సంతోషం

## టీఎఫ్‌డీసీ చైర్మన్‌గా నియమితులైన దిల్ రాజు

- సీఎంను కలిసిన నిర్మాత దిల్ రాజు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



02

ముందుకాలం

## మరో పదేళ్లు మాదే అధికారం

- తెలంగాణలో అద్భుతమైన పాలన
- మరిన్ని హామీల అమలుకు చర్యలు
- ఇప్పటికే సర్కార్ రేటింగ్ 4.5
- పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు



02

గతం

## కండువా వేశారు... గొంతు కోశారు

- ఐదేళ్ల నా రాజకీయ జీవితాన్ని నాశనం చేశారు
- తలిదండ్రుల తర్వాత కేసీఆర్ కాళ్ళు మొక్కా
- జైలుకు వెళ్ళేందుకు కేటీఆర్ కు ఎందుకంత ఆతృత
- మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు



02


ANN తెలుగు

Follow: @ANNTELUGU

08-12-2024

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 07 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/9316 WWW.EPAPER.MAHAADAILY.COM




**కంది రామచంద్రారెడ్డి**

**వీకెండ్ అనాలసిస్**

పోరాటాల నేల తెలంగాణను బాగుపరిచే బాధ్యత భుజానికెత్తుకున్న అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఏడాదికాలం పూర్తిచేసుకున్నారు. ఈ ఏడాదిలో ఎన్నో సంచలనాలు.. ఎన్నో పనులు. ఎన్నో విజయాలు. మరెన్నో వివాదాలు. తడబడ్డా.. ఏదో ఒక ముద్ర గట్టిగానే వేస్తాడన్న భరోసా. రాజకీయంగా, పాలనాపరంగా ఏడాదికాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరుగులేని పట్టు సాధించారు. రుణమాఫీ ఓ సాహసం. 55వేల ఉద్యోగాలు దేశంలోనే రికార్డు. ఆరుగ్యారంటీలే కాదు.. భవిష్యత్తుపై ఆశలు కల్పించే ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవ ప్రణాళికలు మురిపించేవే. ప్రజలను సన్నద్ధం చేస్తూ ప్రగతి ప్రణాళికలను ముందుకు తీసుకెళ్తే.. ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది. ఎంతమంచి కార్యక్రమమైనా ప్రజలను సన్నద్ధం చేయకుండా దూకుడు ప్రదర్శిస్తే అప్రతిష్ఠ వస్తుందన్న అనుభవాలు ఈ ప్రభుత్వానికి కలిగాయి. ఇక రెండో ఏడాది సరికొత్త ముఖ్యమంత్రిని చూసే అవకాశముంది.

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్**

ఎడిటోరియల్ పేజీ 4లో

## ఆరు కాదు.. నూట అరవై

- తొలి ఏడాదిలోనే మార్పు మొదలైంది
- గ్యారంటీలకు మించిన ప్రజోపయోగ పనులు
- నిరంతరం ముఖ్యమంత్రి సమీక్షలు.. సమావేశాలు
- రోజుకో వినూత్న ఆలోచనతో అడుగులేసిన ప్రజా ప్రభుత్వం

వివరాలు 3లో

# సింపుల్.. సీఎం

## సొంత ఇంటినుండే పరిపాలన

గత పాలనకు భిన్నంగా.. ఆడంబరాలకు దూరం

గెలిచినా.. ఓడినా అదే ఇల్లు

గతంలో క్యాంప్ కార్యాలయం ఉన్నా.. ప్రగతిభవన్‌ను నిర్మించిన కేసీఆర్

ఏడాదిలో.. రేవంత్ విలక్షణ బ్రాండ్



"ఆయన సింపుల్. ఆడంబరాలకు దూరం. దుబారాకు వ్యతిరేకం. దుర్వినియోగం గిట్టదు. ఆర్భాటాలు పట్టవు. తన సొంత ఇంటినుండే అందరూ చూస్తుండగానే.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఏడాదికాలం పూర్తిచేసుకున్నారు. జూబ్లిహిల్స్ లోని తన నివాస నుండి వెళ్ళే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో పాటు ఏడాదికాలంగా తన మార్క్ పరిపాలన సాగిస్తున్నారు. అక్కడే కేంద్రమంత్రులను కలిశారు. దేశవిదేశీ ప్రతినిధులు, అధికారుల సమీక్షలు, మంత్రులతో కీలక భేటీలు, శాఖల వారీ కీలక నిర్ణయాలు.. రాష్ట్ర ప్రగతిని, మలుపును తిప్పే ఎన్నో సంఘటనలకు ఆ ఇల్లే కేంద్రమైంది.

**-మహా, హైదరాబాద్**

వివరాలు 6లో



## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి

- బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌కు ప్రభుత్వం ఆహ్వానం
- కేసీఆర్‌తో కలిసి పొన్నం లంచ్

**హైదరాబాద్, మహా:** ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ కలిశారు. ఆయనతో సుమారు గంట 15 నిమిషాల పాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ప్రజాపాలన వేడుకలకు

మిగతా 2లో

## చికిత్స లేని వ్యాధి.. 143 మంది మృతి

కాంగో దేశంలో మిస్టీరియస్ వ్యాధి కలకలం రేపుతోంది. చికిత్స లేని ఈ రోగం బారినపడి నవంబర్లో 143 మంది మరణించారు. బాధితుల్లో తీవ్రమైన తలనొప్పి, దగ్గు, జ్వరం, శ్వాసకోశ సమస్యలు, అనీమియా లక్షణాలు కనిపిస్తున్నాయి. దీంతో ప్రపంచ ఆరోగ్యం సంస్థ హై అలర్ట్ ప్రకటించింది. అక్కడికి స్పెషల్ టీమ్ను పంపింది. "మేం ఏ వ్యాధితో పోరాడుతున్నామో అర్థం కావట్లేదు" అని అధికారులు తెలిపారు.

## చెరువులోకి దూసుకెళ్లిన కారు

**ఐదుగురు జలసమాధి**

- మృతులందరూ విద్యార్థులే..
- కల్లు తాగేందుకు వెళ్తుండగా ప్రమాదం
- యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘటన

02



## తెలంగాణ ప్రభుత్వ సంచలన నిర్ణయం

**51 గ్రామ పంచాయతీలు సమీప మున్సిపాల్టీల్లో వీలినం**

**హైదరాబాద్, మహా:** తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల్లో 51 గ్రామ పంచాయతీలు సమీప మున్సిపాల్టీల్లో వీలినం చేసింది. ఈ మేరకు ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. గ్రామ పంచాయతీల విలీనాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. హైకోర్టు తీర్పుతో పంచాయతీల విలీనానికి రాజముద్ర పడింది.

### బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 77,620 |
| 22 క్యారెట్ | 71,150 |
| సిల్వర్ (కేజీ) | 92,000 |

### స్టాక్ మార్కెట్

| | |
|---|---|
| సెన్సెక్స్ | 81,690.63 |
| నిఫ్టీ | 24,680.05 |

### ఈరోజు చికెన్ ధరలు

1 కేజీ రిటైల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 170 | 210 | 220 |

హోల్ సేల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 190 | 230 | 250 |

### ఈరోజు గుడ్డు ధరలు

ఎన్ఈసీసీ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 6.20 | 186 |

హోల్ సేల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 6.20 | 186 |

రిటైల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| 6.57 | 197.16 |



## ఏనాడైనా కేసీఆర్ ప్రతిపక్ష పాత్రను పోషించారా?

**ఉమ్మడి పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు అధిక నష్టం**

- గాలి బ్యాచ్‌ను కేసీఆర్ ప్రజలపైకి వదిలారు
- ఏ పనిమొదలుపెట్టినా వద్దంటున్నారు
- నల్లాజీ.. మా అడ్డాకొచ్చి అడ్డగోలుగా మాట్లాడొద్దు
- ఏడాదిలో మేమిచ్చిన ఉద్యోగాలు.. మీ పాలిత రాష్ట్రంలో ఇచ్చారా?
- నిరూపిస్తే ఢిల్లీ నడిబజార్‌లో క్షమాపణ చెబుతా
- నల్లగొండ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- మూసీని అడ్డుకునే ఏక లింగాన్ని మూసీలో ముంచండి


**నల్లగొండ, మహా:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా కేసీఆర్ ఒక్కరోజైనా ప్రతిపక్ష హోదా పోషించాడా? నలభై ఏళ్ల ప్రజా పాలనలో ఉన్న కేసీఆర్ ప్రతిపక్ష హోదా సీటు ఖాళీగా ఉంచుతారా? మా నాయకులు... మేము ఓడినా ప్రజల్లో ఉన్నాం. కేసీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలి.. ఎందుకు బయటికి రావడం లేదు? అభివృద్ధి పనులు అడ్డుకునేలా గాలి బ్యాచ్ ను వదిలి ఏం మాట్లాడుతున్నారు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. నల్గొండ జిల్లాలోని మెడికల్ కాలేజీలో జరిగిన తొలి ఏడాది కాంగ్రెస్ పాలన కాంగ్రెస్ విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ,

మిగతా 5లో

## తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం

**బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా**

- రాష్ట్రంలో రాబోయేది మా ప్రభుత్వమే
- మోడీని మూడోసారి ప్రజలు ఆశీర్వదించారు
- బీజేపీతో నేరుగా తలపడ్డ కాంగ్రెస్ ఎక్కడా గెలవలేదు
- మిత్రపక్షాలే కాంగ్రెస్ బలం



02

## తెలంగాణలో మళ్లీ భూకంపం

**వారంలో రెండవసారి ప్రకంపనలు**

భూకంప తీవ్రత రెక్టార్ స్కేల్ పై 3. 1గా నమోదు

వివరాలు 5లో

## అంబులెన్స్ ఎత్తుకెళ్లిన దొంగ

- యాక్షన్ మూవీ రేంజ్‌లో పోలీసుల ఛేజింగ్
- ఎస్ఐకి తీవ్ర గాయాలు
- సూర్యాపేట వద్ద పట్టుబడ్డ అంబులెన్స్, దొంగ
- అంబులెన్స్ నడిపిన వ్యక్తికి మతిస్థిమితం లేదంటున్న పోలీసులు

వివరాలు 2లో

# కండువా వేశారు... గొంతు కోశారు



**హైదరాబాద్, మహా :** తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు అధికార పక్షంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగిస్తామంటూ కీలక వ్యాఖ్యలు చేయగా వాటిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ నేతలు పగటి కలలు మానుకోవాలంటూ మంత్రి పొంగులేటి హితవు పలికారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదన్నారు. తాము ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చేదే లేదన్నారు. విగ్రహాలు ఉండాల్సిన చోటనే ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. జైలుకు వెళ్లడానికి కేటీఆర్‌కు ఆతృత ఎందుకంటూ మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. తప్పు రుజువైనప్పుడు జైలుకు వెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు. తాను బాంబులు పేలతాయని అనగానే కేటీఆర్ ఉలిక్కిపడ్డారని, వెంటనే హస్తినకు పయనమయ్యారని తెలిపారు. బాంబులు పేలతాయనగానే ఢిల్లీకి ఎందుకు వెళ్లారని ప్రశ్నించిన మంత్రి పొంగులేటి కేంద్ర పెద్దలతో ఏం ఒప్పందం చేసుకున్నారని నిలదీశారు. తాను అమిత్ షా కాళ్లు మొక్కిన అనడానికి సిగ్గుండాలంటూ కేటీఆర్ వ్యాఖ్యలపై పొంగులేటి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లిదండ్రుల తర్వాత తాను కేసీఆర్ కాళ్లు మాత్రమే మొక్కానని చెప్పుకొచ్చారు. మెడలో పార్టీ కండువా వేసి ఆ కండువాతో తన గొంతు కోశారంటూ కీలక ఆరోపణలు చేశారు. ఐదేళ్లు తన రాజకీయ జీవితం నాశనం చేశారని మండిపడ్డారు. రైతులను యువకులను బీఆర్ఎస్ పార్టీ పదేళ్లు మోసం చేసిందని పొంగులేటి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రైతులకు రుణమాఫీ చేశామని.. యువకులకు 57 వేల ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు. ఏడాది పాలనలో తాము చెప్పని హామీలు కూడా నెరవేర్చామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని రాబోయే రోజుల్లో నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# మరో పదేళ్లు మాదే అధికారం

- తెలంగాణలో అద్భుతమైన పాలన
- మరిన్ని హామీల అమలుకు చర్యలు
- ఇప్పటికే సర్కార్ రేటింగ్ 4.5
- పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా:** తెలంగాణలో ఈ ఐదేళ్లే కాదు.. రానున్న మరో పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంది. నేతలంతా విజయోత్సవాలు చేసుకున్నారు. ఈ క్రమంలో మహేశ్‌కుమార్‌గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడాది పాటు అద్భుతమైన పాలన అందించామన్నారు. రానున్న సంవత్సరాలకు ప్రణాళిక సిద్ధమైందన్నారు. వాటిని త్వరలో అమలు చేస్తామన్నారు. మా ప్రభుత్వానికి ఇప్పటికైతే ఐదుకి 4.5 మార్కులు ప్రజలు ఇస్తున్నారని వివరించారు.

**ఈసారి గ్రేటర్‌లో సత్తాచాటుతాం..**

ఈసారి గ్రేటర్‌లో సత్తాచాటుతామని టీపీసీసీ చీఫ్ అన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో 80 సీట్లు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఐదేళ్ళు కాదు రానున్న 10 నుంచి 15 ఏళ్లు సుస్థిరంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని నమ్ముతున్నామని అన్నారు.

**సామాజిక న్యాయం పాటించాం..**

విప్‌లు, ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పోస్ట్ విషయంలో సామాజిక న్యాయాన్ని పాటించామని తెలిపారు. ఉద్యమం నుంచి ఉద్భవించిన తెలంగాణకి ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని వివరించారు. బతుకమ్మను తొలగించామని, దాన్ని వాళ్ళ పేటెంట్‌గా బీఆర్ఎస్ సీన్ చేసే ప్రయత్నం చేస్తోందన్నారు.

**అది ఆయన వ్యక్తిగతం..**

వెలమ సామాజిక వర్గంపై షాద్ నగర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతంగా చూస్తున్నామని, పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. కులం గురించి మతం గురించి వేరొక వ్యక్తి గురించి మాట్లాడటం ఎట్టి పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ సమర్థించదన్నారు. ముఖ్యమంత్రితో ఈ విషయంపై చర్చించి షాద్‌నగర్ ఎమ్మెల్యేను వివరణ ఇవ్వమని కోరామని, ఇవాళ లేదా రేపు గానీ సమాధానం ఇస్తారన్నారు.

**భవిష్యత్‌లో జరగనివ్వం..**

మంత్రి కొండా సురేఖ గతంలో నాగార్జున ఫ్యామిలీపై చేసిన వ్యాఖ్యలు వివరణ ఇచ్చారని, ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా గట్టిగా చర్యలు తీసుకుంటామన్నారు. దాదాపు అన్ని హామీలు పూర్తి చేశామని, త్వరలో మరికొన్ని హామీలు త్వరలోనే నెరవేర్చబోతున్నా మన్నారు. ప్రచారంలో ముందుకు వెళ్లే విధంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశామన్నారు.

# టీఎఫ్‌డీసీ చైర్మన్‌గా నియమితులైన దిల్ రాజు




**హైదరాబాద్, మహా :** టాలీవుడ్ సినీ నిర్మాత దిల్ రాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. . తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా దిల్ రాజును ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన దిల్ రాజు తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన సోదరుడు శిరీష్‌తో కలిసి దిల్ రాజు సీఎం నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా సినిమా పరిశ్రమ అభివృద్ధి గురించి వారి మధ్య చర్చ జరిగినట్లుగా తెలుస్తోంది. దిల్ రాజును సీఎం రేవంత్ రెడ్డి శాలువా కప్పి అభినందించారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా దిల్ రాజును నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. 2003లో దిల్ సినిమాకు దిల్ రాజు తొలిసారి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా ఘన విజయం సాధించడంతో ఆయన పేరు దిల్ రాజుగా మారింది. ప్రస్తుతం ఆయన మూడు సినిమాలకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# అంబులెన్స్ ఎత్తుకెళ్లిన దొంగ




**హైదరాబాద్, మహా :** హయత్‌నగర్‌లో అంబులెన్స్ చోరీ చేసిన ఓ దొంగ దాన్ని ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో హైదరాబాద్‌విజయవాడ హైవేపై హల్ చల్ చేశాడు. పోలీసులు వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయగా వేగంగా దూసుకెళ్లాడు. యాక్షన్ మూవీ తరహాలో ఛేజింగ్ చేసిన పోలీసులు చివరకు నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం టేకుమట్ల వద్ద అంబులెన్స్‌ను, దొంగను అదుపులోకి తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి... ఇవాళ ఉదయం ఓ పేషెంట్‌ను తీసుకొని 108 వాహనం హయత్ నగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లింది. 108 సిబ్బంది పేషెంట్‌తో సహా ఆసుపత్రిలోకి వెళ్లగానే అక్కడే మాటు వేసిన దొంగ అంబులెన్స్‌ను స్టార్ట్ చేసి ఎత్తుకెళ్లి పోయాడు. హాస్పిటల్ నుంచి బయటికి వచ్చిన 108 సిబ్బంది అంబులెన్స్ లేదని గుర్తించారు. వెంటనే పోలీసుల సాయంతో హయత్ నగర్ హాస్పిటల్‌లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అంబులెన్స్‌ని ఎవరో ఎత్తుకెళ్లినట్లుగా కెమెరాలో గుర్తించారు. వెంటనే అప్రమత్తమై 108 కంట్రోల్ రూమ్‌కి ఫిర్యాదు చేయగా వారు చౌటుప్పల్ పోలీసులను అలెర్ట్ చేశారు.

చౌటుప్పల్ టోల్ గేట్ వద్ద పోలీసులు మాటు వేశారు. అంబులెన్స్‌ను పట్టుకునేందుకు బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయితే బారికేడ్లను ఢీకొట్టి మరీ అంబులెన్స్‌తో సహా దొంగ విజయవాడ వైపు పారిపోయాడు. దీంతో చిట్యాల వద్ద మరోసారి అంబులెన్స్ అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులను ఢీకొట్టి మరీ పారిపోయాడు. ఈ ఘటనలో హెడ్ కానిస్టేబుల్ జాన్ రెడ్డికి గాయాలయ్యాయి. కట్టంగూరు, కేతేపల్లి పోలీసులు అప్రమత్తమై



గాయపడ్డ ఏఎస్సై జాన్ రెడ్డి

కొర్లపాడు టోల్ గేట్ వద్ద ఆపేందుకు ప్రయత్నించారు. అయితే టోల్ బూత్ ను ఢీకొట్టి అంబులెన్స్‌ను తీసుకెళ్లాడు. దీంతో కేతపల్లి ఎస్సై శివతేజ తన సిబ్బందితో సహా అంబులెన్స్‌ను వెంబడించాడు. చివరకు సూర్యాపేట సమీపంలో రోడ్డుపై లారీలను అడ్డంగా ఉంచి అంబులెన్స్ ను ఆపేందుకు పోలీసులు ప్రయత్నించారు. లారీలను తప్పించే క్రమంలో అదుపుతప్పి అంబులెన్స్ బ్రిడ్జి పై నుంచి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. దాంతో తప్పించుకునే వీలు లేక దొంగ పోలీసులకు చిక్కాడు. కల్వర్టులోకి దూసుకెళ్లిన అంబులెన్స్, దొంగను బయటకు తీసి గాయపడ్డ దొంగను ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఉదయం 5 గంటల దొంగ అంబులెన్స్ ఎత్తుకెళ్లగా దాదాపు రెండున్నర గంటల పాటు పోలీసులను ముప్పతిప్పలు పెట్టాడు. అంబులెన్స్ ఎత్తుకెళ్లిన దొంగ వివరాలు తెలుసుకోగా గతంలోనూ ఇతడు దొంగతనాలు చేసినట్లు తెలిసింది. తనకు ఆరోగ్యం బాగోలేక హాస్పిటల్ వెళ్లేందుకు అంబులెన్స్‌ను తీసుకెళ్లినట్లుగా అతడు పోలీసులకు చెప్పినట్లు తెలిసింది. దీన్ని బట్టి అతని మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.



# చెరువులోకి దూసుకెళ్లిన కారు

## ఐదుగురు జలసమాధి

- మృతులందరూ విద్యార్థులే..
- కల్లు తాగేందుకు వెళ్తుండగా ప్రమాదం
- యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘటన

**హైదరాబాద్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. కారు చెరువులోకి దూసుకెళ్లడంతో ఐదుగురు జలసమాధి అయ్యారు. వీరంతా విద్యార్థులే.. భూదాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ సమీపంలో కారు చెరువులోకి దూసుకు వెళ్లడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. చెరువులోకి దూసుకెళ్లిన కారు ఈ ప్రమాదంలో అయిదుగురు విద్యార్థులైన యువకులు చెరువులో జల సమాధి అయ్యారు.

ఈ ఘటన వివరాలలోకి వెళితే కొందరు యువకులు శనివారం తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి వలిగొండకు బయలుదేరారు. తాటికల్లు తాగేందుకు బయలుదేరిన వీరంతా మితిమీరిన వేగంతో వెళ్లడంతో పాటు దట్టమైన పొగ మంచు ఉండటం వల్ల కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకు వెళ్లింది.

**ఎవరికీ ఈత రాకపోవడంతో..**

వీరు చెరువులో నుంచి బయటపడడానికి ప్రయత్నించినప్పటికీ ఎవరికీ ఈత రాకపోవడంతో ఐదుగురు మృతి చెందారు. హర్ష, దినేష్, బాలు, వంశీ, వినయ్ ఈ దారుణ ఘటనలో మృత్యువాత పడినట్లు గుర్తించారు. వీరంతా 22 నుంచి 25 ఏళ్లలోపువారే. మరో యువకుడు మణికంఠ మాత్రం కారు అద్దాలు పగలగొట్టి ఈత రావడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం అతనిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**మద్యం మత్తులో...**

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మణికంఠకు మద్యం టెస్ట్ నిర్వహించగా నిన్న రాత్రి అతను మద్యం తాగినట్టు తెలుస్తుంది. నిన్న రాత్రి కారులో ఉన్న యువకులు అందరూ మద్యం సేవించినట్లు సమాచారం. ఇక దీనిని బట్టి రాత్రంతా వారు మద్యం తాగి మరల ఉదయం అదే మత్తులో తాటికల్లు తాగడానికి బయలుదేరినట్టు భావిస్తున్నారు.

### ఐదుగురి కుటుంబాల్లో తీవ్ర విషాదం

ఐదుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసులు పదేపదే చెప్తున్నా చాలా మంది నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతున్నారు. ఇది ఒక్కోసారి వారి ప్రాణాల మీదికి తెస్తుంది. ఈ ఘటనపై పోలీసులు ప్రస్తుతం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

# ప్రజలను ఇంకా మోసం చేస్తుంది

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం

రాష్ట్రంలో రాబోయేది మా ప్రభుత్వమే.. మోదీని మూడోసారి ప్రజలు ఆశీర్వదించారు

బీజేపీతో నేరుగా తలపడ్డ కాంగ్రెస్ ఎక్కడా గెలవలేదు.. మిత్రపక్షాలతో కాంగ్రెస్ బలం



**హైదరాబాద్, మహా :** అబద్ధాలతో అధికారంలోకి ‌చ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇంకా అబద్ధాలతోనే పాలన సాగిస్తూ ప్రజలను నమ్మించి నట్టేట ముంచుతోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్‌నడ్డా ఆరోపించారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీకి పట్టం కట్టేందుకు తెలంగాణ ప్రజలవు సిద్ధంగా ఉన్నారన్నారు. సరూర్‌నగర్‌లో బీజేపీ నిర్వహించిన బహిరంగ సభలో జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అఇధఇకారం కోసం అలవి కాని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. ప్రజల వికాసానికి బీజేపీ పని చేస్తుందని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నారు. విపక్షాలన్నీ ఏకమైనప్పటికీ మూడోసారి మోదీని గెలిపించారని, 70 ఏళ్లుగా ప్రభుత్వ వ్యతిరేకత గురించి వింటూ వచ్చామని.. మోదీ పాలనపై మాత్రం ఇంత వరకూ ఆ మాట లేదని నడ్డా పేర్కొన్నారు. తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం అన్నారు. ఎన్నికలు ఎక్కడ జరిగినా బీజేపీ గెలుస్తోందని, ఇందుకు కారణం మోడీ సుపరిపాలనే అని పేర్కొన్నారు. బీజేపీ ఒంటరిగా 13 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని గుర్తు చేశారు. బీజేపీతో నేరుగా తలపడ్డ ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలవలేదన్నారు. ప్రాంతీయ పార్టీల సహకారంతోనే కాంగ్రెస్ గెలుస్తూ ఉంటుందని నడ్డా ఎద్దేవా చేశారు. ఇతర పార్టీల బలహీనతలే కాంగ్రెస్ బలమన్నారు. అబద్ధపు హామీలతో కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలో ఏదైన అభివృద్ధి జరుగుతుందంటే అది కేవలం కేంద్రంలోని నరేంద్ర మోడీ ఇస్తున్న నిధులతోనే సాధ్యమని గుర్తించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ నమ్మించి మోసం చేసిందని, ఇచ్చినా హామీల గురించి ప్రశ్నిస్తే అణచివేతకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న ఏడాదికి రూ. 12 వేలు ఏమయ్యాయని జేపీ నడ్డా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మాయలఫకీర్‌లా డ్రామాలాడుతున్నారంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రైతు భరోసా, రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారని.. అవి ఎటుపోయాయని ప్రశ్నించారు. విద్యా భరోసా ఎక్కడ అని ప్రశ్నించారు. మహిళలకు రూ. 2,500 ఇస్తామన్నారు అది ఏమైందని నిలదీశారు. కళ్యాణలక్ష్మి ద్వారా రూ. లక్ష, తులం బంగారం అన్నారు.. అది ఎక్కడికి పోయిందన్నారు. రైతులందరికీ రుణమాఫీ అని చెబుతున్న రేవంత్ రెడ్డి బ్యాంకర్లతో ఆ మాటను చెప్పించగలరా అని నిలదీశారు. బీజేపీని మతతత్వ పార్టీ అని పేర్కంటున్న పార్టీలు మెజారిటీ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నాయని మండిపడ్డారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

ఢాకాకు వెళ్లనున్న విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రి

చిన్మయ్ కృష్ణ దాస్ అరెస్టు, దాడులపై ప్రస్తావించే అవకాశం




**న్యూఢిల్లీ, మహా :** బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీలపై దాడుల కారణంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో సోమవారం భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రి.. ఢాకాకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఆయన హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు, మైనారిటీలపై జరుగుతున్న హింస, ఆలయాలపై దాడులను ప్రస్తావించే అవకాశం ఉంది. మహమ్మద్ యూనస్ నేతృత్వంలో బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇరు దేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి. మైనారిటీలపై దాడుల విషయంలో భారత్ ఆందోళన వ్యక్తంచేసింది. వారికి రక్షణ కల్పించాలని బంగ్లా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దేశ ద్రోహం ఆరోపణలపై హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్‌ను అరెస్టు చేయడంపైనా భారత్ తన ఆందోళన తెలిపింది. విదేశాంగశాఖ కార్యదర్శుల స్థాయి సమావేశంలో ఈ అంశాలే ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే కోల్‌కతాలోని బంగ్లా తాత్కాలిక డిప్యూటీ హైకమిషనర్ షిక్దర్ మహమ్మద్ అష్రఫుల్ రహ్మాన్‌ను స్వదేశానికి బంగ్లాదేశ్ రప్పించినట్లు తెలుస్తోంది. విదేశాంగ శాఖ కార్యదర్శి స్థాయి చర్చల్లో అష్రఫుల్ కూడా పాల్గొనే అవకాశం ఉంది. భారత్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం పశ్చిమబెంగాల్ సరిహద్దుల్లో తుర్కియే తయారు చేసిన బైరక్తార్ డ్రోన్లను మోహరించింది. దీంతో అప్రమత్తమైన భారత్ నిఘాను పెంచింది.

# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి



(మొదటి పేజీ తరువాయి)

రావాలని కేసీఆర్‌కు పొన్నం ప్రభాకర్ ఆహ్వాన పత్రం అందజేశారు. ఆయనతో పాటు ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్ , ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు ఉన్నారు. 'తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం మాజీ సీఎం కేసీఆర్‌ను తెలంగాణ ప్రభుత్వం తరఫున నేను, ప్రోటోకాల్ అధికారులము కలిశాము. తెలంగాణలో అందరినీ గౌరవించాలి అనేది మా పార్టీ తీసుకున్న నిర్ణయం. లంచ్ టైంలో వచ్చాము కనుక కేసీఆర్ లంచ్ చేయమంటే చేశాము. మా భేటీలో ఎటువంటి రాజకీయ అంశాలు చర్చకు రాలేదు. మేము అందరినీ ఆహ్వానిస్తున్నాం. కేసీఆర్ వస్తారా? రారా అన్న నిర్ణయం పార్టీలో చర్చించి తీసుకుంటారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సమయంలో కేసీఆర్ వెంట జోగినపల్లి సంతోష్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**గవర్నర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఆహ్వానాలు**

గవర్నర్ జిష్ణుదేవ్ ను కలిసి కార్యక్రమానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. మరోవైపు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ కలిశారు. రాజ్ భవన్ దిల్‌కుశా గెస్ట్‌హౌస్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన పొన్నం ప్రభాకర్ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కూడా రావాలని కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ఆహ్వానపత్రికను అందజేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు.

# ఆరు కాదు.. నూట అరవై

## తొలి ఏడాదిలోనే మార్పు మొదలైంది

### గ్యారంటీలకు మించిన ప్రజోపయోగ పనులు
### నిరంతరం ముఖ్యమంత్రి సమీక్షలు.. సమావేశాలు
### రోజుకో వినూత్న ఆలోచనతో అడుగులేసిన ప్రజా ప్రభుత్వం



ఆరు నూరైంది.. మార్పు మొదలైంది. ప్రజలకు ఇచ్చిన మాటను ప్రజా ప్రభుత్వం నూటికి నూరు పాళ్లు నిలబెట్టుకుంది. తొలి ఏడాదిలోనే సుస్థిర ప్రజాస్వామిక పాలనతో దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా నిలబెట్టింది. అధికారం చేపట్టినప్పటి తొలి రోజు నుంచే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లో తెలంగాణ సమ్మిళిత అభివృద్ధికి నిరంతరం సమీక్షలు... సమావేశాలు నిర్వహించారు. కేవలం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలకే పరిమితం కాకుండా దాదాపు 160 వినూత్న కార్యక్రమాలను చేపట్టింది. ప్రజా సంక్షేమం... అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకో వినూత్న ఆలోచనతో వీటికి శ్రీకారం చుట్టారు. పదేండ్ల విధ్వంసపు ఆనవాళ్లను చెరిపేసి తెలంగాణ పునర్వైభవాన్ని కొనసాగిస్తూనే.. అన్ని రంగాల్లో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిచ్చింది. తెలంగాణను ది ఫ్యూచర్ స్టేట్ గా.. హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా ప్రపంచానికి పరిచయం చేసేందుకు ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నం తొలి ఏడాదిలోనే ఫలితాలను సాధించింది. రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తటంతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. తొలి ఏడాదిలోనే 55,143 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలతో ప్రజా ప్రభుత్వం లక్షలాది మంది నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చింది. ఫలితంగా తెలంగాణలో నిరుద్యోగిత శాతం తగ్గుముఖం పట్టడం విశేషం. జాతీయ స్థాయిలో కేంద్ర గణాంక శాఖ నిర్వహించిన లేబర్ ఫోర్స్ సర్వే ఈ విషయాన్ని వెల్లడించింది. గత ఏడాది 2023 జులై నుంచి సెప్టెంబర్ వరకు నిరుద్యోగ రేటు 22.9 శాతం ఉంటే.. ఈ ఏడాది 2024 జులై నుంచి సెప్టెంబర్ వరకు 18.1 శాతానికి చేరింది. విడుదల చేసిన . ఈ వానాకాలంలో ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలబడింది. 67 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేస్తే.. 153 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి కావటం విశేషం. రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశమందరి దృష్టిని ఆకర్షించింది. దేశాభివృద్ధిలో రాష్ట్రం కీలక పాత్ర పోషిస్తుందని ఇటీవలే కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ వెల్లడించింది. జీఎస్డీపీ వృద్ధిలో మిగతా రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ టాప్ లో ఉందని ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ దాదాపు రూ.15.52 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. ప్రజా పాలన విజయోత్సవాల నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు గత ఏడాది డిసెంబర్ నుంచి ప్రభుత్వం చేపట్టిన 160 వివిధ అభివృద్ధి, సంక్షేమ వినూత్న పథకాలన్నీ వేటికవే ప్రత్యేకతను చాటుకున్నాయి.

**మహాలక్ష్మి...ఆర్టీసీ బస్సుల్లోమహిళలకు ఉచిత ప్రయాణం. సగటున రోజుకు 30 లక్షల మంది మహిళా ప్రయాణికులకు లబ్ధి.రూ.1500 కోట్ల ఆదా.**

- రూ.500కే గ్యాస్ సిలిండర్.. మహిళల వంటింటి కష్టాల నుంచి విముక్తి. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలకు లబ్ధి
- గృహ జ్యోతి.. 200 యూనిట్ల వరకు విద్యుత్తు వాడే గృహాలకు ఉచిత కరెంట్. అరకోటి కుటుంబాలకు లబ్ధి.
- ఇందిరమ్మ ఇండ్లు.. గూడు లేని నిరుపేదల సొంతింటి కల. నియోజకవర్గానికి 3500 ఇండ్లు. ఒక్కో ఇంటికిరూ.5 లక్షల చొప్పున తొలి ఏడాదిలోనే 4.50 లక్షల ఇండ్ల మంజూరు.
- లబ్ధిదారుల ఎంపిక, నిధుల మంజూరు కోసం INDIRAMMA INDLU మొబైల్ యాప్ ప్రారంభం.
- చేయూత.. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం.రూ.5 లక్షల పరిమితి రూ.10 లక్షలకు పెంపు. 91 లక్షల కుటుంబాలకు లబ్ధి. ఏడాదికి రూ.484 కోట్ల అదనపుభారం. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.670 కోట్ల చెల్లింపు.
- ఉద్యోగ సంక్షేమం.. ప్రతి నెలా ఒకటో తారీఖున జీతాలు
- ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు ఈహెచ్ఎస్ స్కీమ్లో మార్పులు
- ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీ యూనివర్సిటీల ఉద్యోగులకు 5 శాతం ఐఆర్.
- పెండింగ్లో ఉన్న అయిదు డీఏల్లో ఒక డీఏ మంజూరు
- ఆర్టీసి ఉద్యోగులకు 21 శాతం ఫిట్ మెంట్.
- ఆర్టీసీలో 557 కారుణ్య పోస్టులు భర్తీ
- ఆర్టీసీలో ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు రూ. కోటి ప్రమాద బీమా.
- రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ లో అందుబాటులోకి వచ్చిన 251 ఎలక్ట్రిక్ బస్సులు.
- రెండేళ్లలో అందుబాటులోకి రానున్న 2800 ఎలక్ట్రిక్ బస్సులు.
- పెద్దపల్లి, ఏటూరు నాగారంలో కొత్త ఆర్టీసీ డిపోల మంజూరు.
- జీ.ఓ. 317, 46లపై కేబినెట్ సబ్ కమిటీలు. బదిలీలకు ఆమోదం
- సింగరేణి ఉద్యోగులకు రూ.కోటి ప్రమాద బీమా.
- సింగరేణి కార్మికులకు పండుగ కంటే దసరా, దీపావళి బోనస్ చెల్లింపు.
- సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్
- ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల వినతులపై త్రిసభ్య కమిటీ.
- వైద్య రంగం.. కొత్తగా 8 ప్రభుత్వమెడికల్ కాలేజీల ఏర్పాటు. ఒక్కోకాలేజీలో 50 చొప్పున, మొత్తం 400 ఎంబీబీఎస్ సీట్లు.
- 17 నర్సింగ్ కాలేజీలు. ఒక్కోకాలేజీలో 60 సీట్లు. మొత్తం 960 బీఎస్సీ నర్సింగ్ సీట్లు.
- 28 పారా మెడికల్ కాలేజీల ఏర్పాటు. 1680 మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు.
- గోషామహల్లో 32 ఎకరాల విస్తీర్ణంలో కొత్త ఉస్మానియా హాస్పిటల్. కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన. రూ.2 వేల కోట్లతో సూపర్ స్పెషాలిటీ సేవల విస్తరణ.
- ఆరోగ్య శాఖలో 7 వేలకు పైగా పోస్టుల భర్తీ. మరో 6300 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. మరో 3 వేలకుపైగా కొత్త పోస్టులకు నోటిఫికేషన్లు.

**ఉస్మానియా మెడికల్ కాలేజీలో రూ.121 కోట్లతో విద్యార్థులకు కొత్త హాస్టల్ బిల్డింగ్లు. గాంధీ మెడికల్ కాలేజీలో రూ. 80 కోట్లతో హాస్టళ్ల నిర్మాణం.**

- జూనియర్ డాక్టర్ల స్టైఫండ్ ప్రతి నెలా మొదటి వారంలోనే చెల్లించేలా గ్రీన్ ఛానల్ చెల్లింపులు.
- గాంధీ, నిమ్స్, ఉస్మానియా, వరంగల్ ఎంజీఎం, ఆదిలాబాద్ రిమ్స్, ఖమ్మం, మహబూబ్నగర్ టీచింగ్ హాస్పిటళ్లలోవాస్క్యులర్ సెంటర్లు. రూ.33 కోట్లతో అత్యాధునిక వసతులు. కొత్తగా 18 దయాలసిస్ సెంటర్ల ఏర్పాటు. ఇప్పుడున్నదయాలసిస్ సెంటర్లలో అదనంగా 79 మిషన్లు.
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంతాన సాఫల్య చికిత్సలు. గాంధీలో ఐవీఎఫ్ సేవల ప్రారంభం. త్వరలోపేట్ల బుర్జు, ఎంజీఎంలో నూఐవీఎఫ్ సేవలు.
- నిరుద్యోగులకు వార్షిక జాబ్ క్యాలెండర్
- టీఎస్పీఎస్సీ ప్రక్షాళన.. సీనియర్ ఐఏఎస్ కు ఛైర్మన్ బాధ్యతలు.
- ఉద్యోగ నియామక పోటీ పరీక్షలకు అభ్యర్థుల వయో పరిమితి పెంపు.
- తొలి ఏడాదిలోనే రికార్డు స్థాయిలో 55,143 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ. అభ్యర్థులకు నియామక పత్రాలు.
- మెగా డీఎస్సీ. రికార్డు వేగంతో 52 రోజుల్లో టీచర్ పోస్టుల భర్తీ. బదిలీలు. పదోన్నతులు.
- గతంలో పేపర్లు లీకై.. రెండుసార్లు రద్దయిన గ్రూప్ 1 పరీక్ష నిర్వహణ.
- 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాల హామీ.
- సింగరేణిలో కారుణ్య నియామకాలు.. ఉద్యోగ నోటిఫికేషన్లు.
- రాజీవ్ అభయహస్తం. సివిల్స్ మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులకు రూ. లక్ష ఆర్థిక సాయం
- తెలంగాణ పునర్నిర్మాణం.. సబ్బండ వర్గాల తెలంగాణ తల్లి విగ్రహం. సచివాలయంలో 17 అడుగుల విగ్రహావిష్కరణ
- తెలంగాణ రాష్ట్ర గీతంగా అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'.
- ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రజావాణి.
- మహాత్మా జ్యోతిభా పూలే ప్రజా భవన్ లోకి అందరికి ప్రవేశం.
- ఇందిరా పార్క్ వద్ద ధర్నాచౌక్ పునరుద్ధరణ.
- ఆర్థిక, విద్యుత్, సాగునీటి రంగాలపై అసెంబ్లీలో శ్వేతపత్రం.
- వాహనాల రిజిస్ట్రేషన్ల నెంబర్లపై టీఎస్ ను టీజీగా మార్చడం.
- కాల్యుష నివారణ కోసం కాలం చెల్లిన వాహనాలను తొలగించ డానికి వెహికల్ స్క్రాపింగ్ పాలసీ ప్రకటన.

**తెలంగాణ ఈవీ పాలసీ 2024 ను ప్రకటించింది. రెండేళ్ల పాటు రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు 100 శాతం మినహాయింపు.**

- 44 మంది ట్రాన్స్ జెండర్లనుహైదరాబాద్ లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియామకం.
- తెల్లాపూర్ లో గద్దర్ విగ్రహం ఏర్పాటు. కవులు కళాకారులు సినీ ప్రముఖులకు గద్దర్ అవార్డు.
- కోఠి మహిళా కాలేజీకి తెలంగాణ పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ పేరు
- తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు
- రాష్ట్రంలో కొత్తగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ
- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు

**తెలంగాణ మహిళా శక్తి.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పం.**

- మహిళలకు వడ్డీ లేని రుణాల పునరుద్ధరణ.
- మహిళలకు రుణ బీమా పథకం.
- మహిళా సంఘం సభ్యురాలికి రూ.10 లక్షల ప్రమాద బీమా.
- మహిళా సంఘాలకు 5 ఏండ్లలో రూ.లక్ష కోట్లు. ఏటా 5000 గ్రామ సంఘాలకు రూ.5000 కోట్లు.
- శిల్పారామంలో 106 స్టాళ్లతో ఇందిరా మహిళా శక్తి బజార్
- మహిళా సంఘాలకు స్కూల్ విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని అప్పగింత.
- డైరీ సహకార రంగంలో మహిళలను ప్రోత్సహించేందుకు మధిర నియోజకవర్గంలో ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు ప్రారంభం.
- మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయింపు.

**అత్యవసర సమయాల్లో ఆదుకునేందుకు కొత్తగా 213 అంబులెన్స్లు. ఒక్క ఏడాదిలోనే రికార్డు స్థాయిలో రూ. 835 కోట్ల సీఎంఆర్ఎఫ్ సాయం**

- గల్ఫ్ కార్మికులకు భరోసా..దేశంలోనే మొదటిసారిగా గల్ఫ్ కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు.
- గల్ఫ్ దేశాల్లో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా.
- గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలల్లో ప్రాధాన్యత క్రమంలో అడ్మిషన్లు.
- మహాత్మా జ్యోతి బా పూలే ప్రజా భవన్లో ప్రవాసీ ప్రజావాణి. ప్రతి మంగళవారం, శుక్రవారం గల్ఫ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, ఎన్నారైల ఫిర్యాదులకు అవకాశం.
- రక్షణ శాఖ భూములకు క్లియరెన్స్
- ఎనిమిదేండ్లుగా పెండింగ్లో ఉన్న రక్షణ శాఖ భూముల్లో నిర్మాణాలకు కేంద్రం అనుమతి.
- మెహిదీపట్నంలో స్కైవాక్ నిర్మాణానికి లైన్ క్లియర్.
- గ్రేట్ ప్లాన్ తో.. గ్రేటర్ విజన్ తోసిటీలో ట్రాఫిక్ రద్దీని తట్టుకునేలా ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో, రోడ్లు, రవాణా సదుపాయాల విస్తరణ
- హైదరాబాద్లోని చెర్వులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు హైడ్రా.
- గోదావరి జలాలతో మూసీ పునరుజ్జీవం. ఉస్మాన్సాగర్, హిమాయత్ సాగర్ కు పునర్వైభవం.
- మూసీ నదిలోకి చేరుతున్న మురికి నీటిని శుద్ధి చేసేందుకు 39 ఎస్టీపీల ఏర్పాటు. 20 టీఎంసీల గోదావరి నీళ్లను హైదరాబాద్ లో తాగునీటికి, మూసీలో స్వచ్ఛమైన నీటి ప్రవాహానికి తరలించేందుకు టెండర్లు.
- మెట్రో రైలు ఫేజ్ 2 విస్తరణ.రూ. 24,237 కోట్లతో 76.4 కిలో మీటర్ల పొడిగింపు. నాగోల్ నుంచి శంషాబాద్, రాయదుర్గ్-కోకాపేట్, ఎంజీబీఎస్- చాంద్రాయణ గుట్ట , మియాపూర్-పటాన్చెరు, ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ వరకు రెండో దశలో విస్తరిస్తారు.
- అల్వాల్ సమీపంలో రాజీవ్ రహదారిపై రూ.2232 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ కు శంకుస్థాపన.
- హైదరాబాద్ నాగ్పూర్ జాతీయ రహదారిపై రూ.1580 కోట్లతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ కు భూమిపూజ.
- ఎల్ బీ నగర్ సమీపంలో బైరామాల్ గూడ ఫ్లైఓవర్ ప్రారంభం. ఆరంఘర్ నుంచి జూ పార్క్ వరకు ఫ్లైఓవర్.
- మీర్ అలం చెరువు సమీపంలో దాదాపు రూ. 360 కోట్ల అంచనా వ్యయంతో 4లేన్ వంతెన నిర్మాణం.
- బాపూఘాట్ ను దేశంలో ఎక్కడా లేని విధంగా అద్భుతంగా తీర్చిదిద్దే ప్రణాళికలను సిద్ధం చేసింది. అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ సెంటర్ ఇక్కడ నెలకొల్పనుంది.
- హైదరాబాద్ సిటీలో 100 కొత్త ఆర్టీసీ బస్సులు.
- హైకోర్టు నూతన భవనానికి బుద్వేల్లో 100 ఎకరాల స్థలం కేటాయింపు.
- హైదరాబాద్ సిటీ ఇన్నోవేషన్ అండ్ ట్రాన్స్ఫర్మేటివ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (HCITI) ప్రాజెక్ట్ ద్వారా జీహెచ్ఎంసీలో రూ. 5,942 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు.
- వాన పడితే నీళ్లు నిలిచి ట్రాఫిక్ స్తంభించిపోతున్న సమస్యను పరిష్కరించేందుకు సిటీలో నీళ్లు నిల్వ ఉండే జంక్షన్లన్నింటా వాటర్ ఇన్ టేక్ వెల్స్.
- కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ రద్దీని అధిగమించేలా రూ.826 కోట్లతో అండర్ పాస్లు, ఫ్లై ఓవర్ల నిర్మాణం.. ఆరు జంక్షన్ల అబివృద్ది.

TELANGANA RISING

- రూ.18 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం). సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు 189 కిలోమీటర్ల రహదారి నిర్మాణం.
- రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లతో పాటు ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఫీల్డ్ రహదారికి ప్రతిపాదనలు.

**హైదరాబాద్ లో దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు.**

- కందుకూరు మండలం మీర్ఖాన్పేటలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు. క్యాంపస్ నిర్మాణం ప్రారంభం.
- యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీకి త్వరలోనే భూమిపూజ
- ఏఐ సిటీకి భూమిపూజ.
- గ్లోబల్ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్.

**బీసీ కుల గణన.. దేశంలోనే చారిత్రాత్మకంగా ఇంటింటి సర్వే. నవంబర్ 6 నుంచి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే. ఇప్పటికే 96 శాతం పూర్తి.**

- ధరణి ప్రక్షాళనకు అయిదుగురు సభ్యుల కమిటీ. దాదాపు మూడు లక్షల ధరణి పెండింగ్ అర్జీల పరిష్కారం.
- ప్రైవేటు కబంధ హస్తాల్లో ఉన్నరైతుల రికార్డులు, ధరణి సాఫ్ట్ వేర్ ప్రభుత్వ అధ్వర్యంలోని ఎన్ఐసీకీ అప్పగింత.
- కొత్త ఆర్వో ఆర్ ముసాయిదాపై ప్రజాభిప్రాయ సేకరణ. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో కొత్త చట్టానికి కసరత్తు.
- రైతు రుణమాఫీ.. దేశంలోనే రికార్డు. రైతులకు సంబంధించి రెండు లక్షల వరకు పంట రుణం ఏకకాలంలో మాఫీ. 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణాలు మాఫీ.

- మహబూబ్నగర్ జిల్లా కురుమూర్తి దేవాలయం అభివృద్ధి రూ.110 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
- వెనుక బడిన వర్గాల అభ్యున్నతికి కొత్తగా ఎనిమిది కార్పొరేషన్ల ఏర్పాటు. ముదిరాజ్, యాదవ కుర్మ, మున్నూరు కాపు, పద్మశాలి, పెరిక, లింగాయత్, మేరా, గంగపుత్ర కులాల కార్పొరేషన్లు.
- రాష్ట్రంలో కల్లు గీత కార్మికుల రక్షణకు "కాటమయ్య రక్షణ కవచం" ప్రత్యేక కిట్లు.
- నిరంజన్ అధ్యక్షతన బీసీ కమిషన్ ఏర్పాటు.
- బూసాని వెంకటేశ్వర్లు సారధ్యంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల ప్రత్యేక కమిషన్ ఏర్పాటు.
- వచ్చే ఐదేండ్లలో అన్ని సాగునీటి ప్రాజెక్టుల కింద 30 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు తెచ్చేలా ప్రాధాన్యత క్రమంలో పనులు.
- కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం కుంగుపోవటం, ఈ ప్రాజెక్టు డిజైన్లలో జరిగిన అవకతవకలపై విచారణకు జ్యుడిషియల్ కమిషన్.
- ఖమ్మం జిల్లాలో లక్షన్నర ఎకరాలకు సాగునీటిని అందించేలా సీతారామ ప్రాజెక్టు పూర్తి. ఆగస్ట్ 15న ప్రారంభించిన ముఖ్యమంత్రి. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనుల పునరుద్ధరణ. 2027 సెప్టెంబర్ లోగా పనులు పూర్తి చేసేందుకు రూ. 4,658 కోట్ల కేటాయింపు.

**నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టుకు శంకుస్థాపన. కొడంగల్ తో పాటు మక్తల్, నారాయణపేట్ నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు, తాగునీటిని అందించే ఈ ప్రాజెక్టుకు రూ.4350 కోట్ల ప్రతిపాదనలు.**

- రైతు భరోసా. ఎకరానికి రూ.5 వేల చొప్పున 69 లక్షల మంది రైతులకు రూ.7625 కోట్ల చెల్లింపు. ఎకరానికి రూ.7500 ఇచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘం నియమించింది.
- సన్న వడ్లకు రూ.500 బోనస్. వానాకాలం ధాన్యం కొనుగోళ్లతో పాటు చెల్లించిన ప్రభుత్వం.
- పంటల బీమా పథకం పునరుద్ధరణ. రూ.1300 కోట్ల ప్రీమియం చెల్లింపు. రైతు బీమాకు రూ.1455 కోట్లు.
- కోదండరెడ్డి ఛైర్మన్గా రాష్ట్ర రైతు కమిషన్ ఏర్పాటు.
- రూ.97 కోట్లతో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్.
- ఆగస్టు, సెప్టెంబర్లో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలకు నష్ట పరిహారంతో పాటు బాధితులకు సాయం అందించేందుకు రూ.260 కోట్లు కేటాయించింది.
- ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ ఏర్పాటు.
- వేసవి సెలవుల్లోనే పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన. అమ్మ ఆదర్శ కమిటీల సారథ్యంలో రూ.667.25 కోట్ల పనులు.
- పాఠశాలలు ప్రారంభమైన రోజే విద్యార్థులందరికీ పుస్తకాలు, యూనిఫాంలు. 20 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు.

**ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహణ. టెట్ పరీక్ష ఫీజు తగ్గింపు. గతంలో టెట్ రాసిన వారికి ఫీజు మినహాయింపు ఇవ్వడం జరిగింది.**

- అంగన్ వాడీల్లో ప్రీ స్కూల్ విధానాన్నిఅమలు.
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లలోని 7.65 లక్షల మంది విద్యార్థులకు డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు. కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంపు.
- రాష్ట్రంలో 65 ఐటీఐలలోఅడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో కొత్త వర్క్ షాప్లు.రూ.2700 కోట్లతో పనులు.
- అన్ని నియోజకవర్గాల్లో 100 ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాల ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ లు.
- ఖమ్మం, సూర్యాపేట, వికారాబాద్ జిల్లాల్లో 5 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు మంజూరు.
- రాష్ట్రంలో 26 అర్బన్ డెవెలప్మెంట్ అథారిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పాత వాటిని విస్తరించటంతో పాటు కొత్తం 19 అథారిటీలు నెలకొల్పింది.
- హైదరాబాద్ కేంద్రంగా బయో ఏషియా సదస్సు ఏర్పాటు చేసింది..జీనోమ్ వ్యాలీ ఫేజ్ 2 ఏర్పాటు హామీ.
- డ్రోన్ పైలెట్ల శిక్షణకు ఎన్ఆర్ఎస్సీతో స్టేట్ ఏవియేషన్ అకాడమీతో ఒప్పందం చేసుకుంది.
- దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ లో ప్రపంచ దిగ్గజ కంపెనీల నుంచి రూ. 40232 కోట్ల పెట్టుబడులు.30 వేల ఉద్యోగాల కల్పనకు భరోసా.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికా, దక్షిణకొరియా పర్యటన సందర్భంగా దాదాపు రూ.31502 కోట్ల పెట్టుబడులు.**

- టీజీఐపాస్ ద్వారా రూ.12626 కోట్ల పెట్టుబడులతో 1901 యూనిట్లకు అనుమతులు.
- టీజీఐపీసీ ద్వారా రూ.8378 కోట్ల పెట్టుబడులతో 368 కంపెనీలకు అనుమతులు.
- కాగ్నిజెంట్ హైదరాబాద్ లో 15 వేల కొత్త ఉద్యోగాలతో నూతన కార్యాలయం ప్రారంభించింది. దీంతో పాటు ఫెడ్ ఎక్స్ గ్లోబల్ లాజిస్టిక్స్ అడ్వాన్సుడ్ కేపబిలిటీ సెంటర్, జెడ్ఎఫ్ లైఫ్ టెక్, మారియట్, లండన్ స్టాక్ ఎక్చేంజీ గ్రూప్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను నెలకొల్పాయి.
- ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ కంపెనీ హైదరాబాద్లో గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటుకు కీలక ఒప్పందం చేసుకుంది. సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఎంఎస్ఎంఈ పాలసీ 2024ను రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది.
- దేశంలోనే మొదటిసారిగా హైదరాబాద్ కేంద్రంలో గ్లోబల్ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సు నిర్వహించింది.

- మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.
- 39 డిగ్రీ కాలేజీల్లో బీఎఫ్ఎస్ఐ కన్సార్టియం అధ్వర్యంలో జాబ్ గ్యారంటీ మినీ డిగ్రీ కోర్సును ప్రారంభించింది.

**యాద్రాద్రి పేరు యాదగిరిగుట్టగా మార్పు. భక్తులు కొండ పై నిద్ర చేసేలా డార్మెటరీ హాలు నిర్మాణం. ఆలయ విమాన గోపురానికి 60 కిలోల బంగారంతో తాపడం పనులు. టీటీడీ బోర్డు తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు.**

- వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి రూ.127.65 కోట్ల నిధులు మంజూరు.
- భద్రాచలం రామాలయ అభివృద్ధికి రూ.180 కోట్లు కేటాయింపు.
- తెలంగాణ కుంభమేళాగా పేరుపొందిన మేడారం సమ్మక్కసారలమ్మ జాతరకు రూ.110 కోట్లు ప్రభుత్వం మంజూరు.
- యాదాద్రి, భద్రాద్రి విద్యుత్తు కేంద్రాల నిర్మాణం, గతంలో జరిగిన విద్యుత్తు కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై విచారణకు ప్రభుత్వం జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు
- వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు. తొలి ఏడాదిలో రూ. 10,444 కోట్లు సబ్సిడీ చెల్లింపు.
- ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థలన్నింటికీ ఉచిత విద్యుత్తు. రాష్ట్రంలోని 39067 విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్తు.
- విద్యుత్తు ఛార్జీలను పెంచకుండా రాష్ట్రంలో 1.85 కోట్ల మంది వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా.
- యాదాద్రి థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం పనుల వేగవంతం. 800 మెగావాట్ల ఒక యూనిట్ ప్రారంభం.
- దేశంలోనే వినూత్నంగా మహిళా శక్తి సంఘాల అధ్వర్యంలో సోలార్ ప్లాంట్లు. 4000 మెగావాట్ల సౌర విద్యుత్తు ఉత్పత్తికి ప్రణాళిక.
- అవసరమైన చోట్ల 244 కొత్త సబ్ స్టేషన్లు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ వెహికల్స్.
- గిగ్ వర్కర్లు కోసం రూ. 5 లక్షల ప్రమాద భీమా అమలు.
- మామునూర్ ఎయిర్ పోర్ట్ భూసేకరణ కోసం రూ. 205 కోట్లు మంజూరు.
- ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి రూ. 5 వేల కోట్లు కేటాయింపు.
- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి రూ. 14 వేల కోట్లు కేటాయింపు.
- పెద్దపల్లి నియోజకవర్గం అభివృద్ధికి రూ. 400 కోట్లు కేటాయింపు. ప్రతి నియోజకవర్గానికి రూ. 10 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయింపు.

**తాగునీటి సరఫరా కోసం ఆర్డబ్ల్యూఎస్కు రాష్ట్ర ప్రభుత్వం రూ.3,046.26 కోట్లు కేటాయింపు.**

- ప్రజా ప్రభుత్వంలో ప్రొ. జయశంకర్ స్వగ్రామం అక్కంపేటకు రెవెన్యూ హోదా ప్రకటన
- పద్మ శ్రీ గ్రహీతలకు సన్మానం. రాష్ట్ర ప్రభుత్వం తరుపునఒక్కొకరికి రూ. 25 లక్షలచెక్కుఅందజేత. ప్రతి నెల రూ. 25 వేల పెన్షన్ మంజూరు.
- ఆదిలాబాద్ జల్లా ఇంద్రవెల్లి మండలం ఇంద్రవెల్లి గ్రామం బిలో ఉన్నఅమరవీరుల స్తూపం వద్ద ఉన్న స్మృతివనం సుందరీకరణ. చేనేత కార్మికులకు సంబంధించిన రూ. 290 కోట్ల పాత బకాయిలు విడుదల.
- జే.ఎన్.జే.హెచ్.ఎస్ కు (జేఎన్ జే హెచ్ ఎస్) JNJHS) జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి పేట్ బషీరాబాద్ లోని 38 ఎకరాల భూమికి సంబంధించిన స్వాధీన ప్రతాలు అందజేత.

**డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపేందుకు తెలంగాణా మాదక ద్రవ్య నిరోధక సంస్థ (టీ.జి. న్యాబ్) ను బలోపేతం**

# ఏడాది పాలనపై రేవంత్ మార్క్

**పోరాటాల నేల తెలంగాణను బాగుపరిచే బాధ్యత భుజానికెత్తుకున్న అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఏడాదికాలం పూర్తిచేసుకున్నారు. ఈ ఏడాదిలో ఎన్నో సంచలనాలు.. ఎన్నో పనులు. ఎన్నో విజయాలు. మరెన్నో వివాదాలు. తడబడ్డా.. ఏదో ఒక ముద్ర గట్టిగానే వేస్తాడన్న భరోసా. రాజకీయంగా, పాలనాపరంగా ఏడాదికాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరుగులేని పట్టు సాధించారు. రుణమాఫీ ఓ సాహసం. 55వేల ఉద్యోగాలు దేశంలోనే రికార్డు. ఆరుగ్యారంటీలే కాదు.. భవిష్యత్తుపై ఆశలు కల్పించే ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవ ప్రణాళికలు మురిపించేవే. ప్రజలను సన్నద్ధం చేస్తూ ప్రగతి ప్రణాళికలను ముందుకు తీసుకెళ్తే.. ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది. ఎంతమంచి కార్యక్రమమైనా ప్రజలను సన్నద్ధం చేయకుండా దూకుడు ప్రదర్శిస్తే అప్రతిష్ట వస్తుందన్న అనుభవాలు ఈ ప్రభుత్వానికి కలిగాయి. ఇక రెండో ఏడాది సరికొత్త ముఖ్యమంత్రిని చూసే అవకాశముంది.**

*- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్*




**ఏడాది పాలనపై రేవంత్ మార్క్ స్పష్టంగా కనబడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ ఇపుడు మారిపోయారా? రూటుమార్చారా? అన్న ప్రశ్నలపై చర్చ జరుగుతోంది. కేసీఆర్ అనే మొక్కను మళ్ళీ మొలవనీయనని చెప్పిన సీఎం.. ఇపుడు రండి మీ అనుభవాన్ని పంచండి అని కోరుతున్నారు. ఏడాదిపాలనలో ఫర్వాలేదనిపించుకున్న సిఎం ద్వితీయం అద్వితీయం అనిపించేలా ప్రణాళికలు రూపొందించుకున్నారు. ప్రజావిజయోత్సవాల విజయవంతం ప్రభుత్వానికి మంచి పేరు తేగా, అపనమ్మకాలు అపోహలు తొలిగాయి.**

తెలంగాణ పోరాటాల నేల. నిరంతరం జ్వలించే చైతన్య స్ఫూర్తి. చరిత్రలో ఎన్నో ఆత్మ గౌరవ పోరాటాలు ఈ మట్టిగుండెలో పదిల పరుచుకుంది. నాడు తెలంగాణ రాష్ట్రం సాధించినా, ఏడాది క్రితం మార్పు చూపినా.. అదే చైతన్యం. అదే పోరాట తత్వం. అదే తెగువ. అదే తెగింపు. రాజకీయం నిత్య పోరాటం. ప్రతీది ముఖ్యమే. ఆరాటం..పోరాటం.. సందర్భం సమరం అన్నీ అప్రమత్తంగా ఉండాల్సిందే. రాజకీయమంటే సంకల్పం. ఇటు తెలంగాణలోనైనా, అటు ఆంధ్రాలోనైనా ప్రధాన రాజకీయపక్షాలు సమరానికి సై అంటున్నాయి. ప్రతిపక్షాలకు ఎజెండా చేయడమే లక్ష్యంగా పాలకపార్టీలు పోరాడుతున్నాయి. తెలంగాణలో ఏడాది పాలపై రేవంత్ రెడ్డి తనదైన మార్క్ వేశారు. అంచనాలకు భిన్నంగా రాణించారు. పోరాటాలను, ఉద్యమాలను, త్యాగాలను.. ఆత్మబలిదానాలను, ఆకాంక్షలను, ఆశయాలను... అన్నింటినీ కలిపి వీలునామాగా రాసి ఏడాది క్రితం తెలంగాణ నా చేతుల్లో పెట్టిందని ప్రకటించుకున్న రేవంత్ రెడ్డి సీఎంగా అనేక రంగాల్లో తనముద్ర వేశారు. సకల జనహితమే పరమావధిగా విమర్శలను సహిస్తూ విద్వేషాలను ఎదురిస్తూ ముందుకు సాగుతున్నారు. అవనిపై అగ్ర భాగాన ... తెలంగాణను నిలిపేందుకు ఈ మట్టి చైతన్యమే స్ఫూర్తిగా ముందుకుసాగుతానని ఏడాది పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాజకీయాల్లో ఎత్తుగడలుంటాయి. ఎత్తు పల్లాలుంటాయి. ఇపుడు సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఆహ్వానిస్తున్న తీరు ఆయన శైలికి భిన్నం. ఇంతకాలం కేసీఆర్ పై దుర్మార్గుడు, సన్నాసి, తెలంగాణ విధ్వంస కారుడు అంటూ దునుమాడిన సీఎం ఇపుడు రండి కేసీఆర్ గారూ.. మీ అనుభవం పంచండి గడుసుతనం ప్రదర్శిస్తున్నారు. గౌరవిస్తూనే ప్రజాక్షేత్రంలో ఇరికేంచిస్తున్నారు. లక్షలాది ప్రజల సాక్షిగా విజ్ఞప్తిచేస్తూ.. ఇరుకునపెడుతున్నారు. ఓవైపు రాజీవ్ గాంధీ విగ్రహం, మరోవైపు తెలంగాణ తల్లి విగ్రహం కొత్తరూపుతో పెట్టి తన పట్టుదల ఏంటో సీఎం చాటారు.



## ఏపీ రాజకీయాల్లో అపుడే మొదలైన రేస్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈసారి నవ్యాంధ్ర ప్రగతిని, రాజకీయాలను సరికొత్త దిశలో పరుగెత్తిస్తున్నారు. అపుడే వచ్చే ఎన్నికల గురించి మాట్లాడుతున్నారు. ఎన్నికలు అయిపోయి ఆరు నెలల కాకముందే అధికార కూటమి, అపోజిషన్ వైసీపీ పొలిటికల్ ఫైట్ స్టార్ట్ చేశాయి. ఎన్నికలు ఎపుడొచ్చినా.. అన్నీ గెలవాలంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బాబు పరుగెత్తిస్తున్నారు. ఓవైపు వైసీపీ అధినేత జగన్ ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తుండగా, ప్రజాక్షేత్రంలో ప్రజల మధ్యలో ఉంటూ ఎప్పటికపుడు తిప్పికొట్టాలని బాబు నిర్దేశిస్తున్నారు. జగన్ సంక్రాంతి తర్వాత ప్రజల్లోకి వస్తానని చెబుతుండగా, అంతకంటే ముందుగా ప్రజల్లోకి కూటమి నేతలను చంద్రబాబు పంపుతున్నారు. అపోజిషన్‌తో పాటు పవర్‌లో ఉన్న తాము కూడా పబ్లిక్‌లోనే ఉంటే విమర్శకు ప్రతి విమర్శతో అక్కడే సరిపెట్టొచ్చని భావిస్తున్నారు బాబు. ఒక్కసారి వ్యతిరేకత అంటూ మొదలైతే.. దానిని కంట్రోల్ చేయడం కష్టం. అందుకే జగన్ కంటే ముందుగానే ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్ళేలా చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. ప్రజల మధ్యకు వెళ్లి.. ఏం చేస్తున్నామో చెప్పడం ద్వారా..జగన్ చేసే ప్రచారానికి ముందే..తమ ప్రొగ్రెస్‌ను ప్రజలకు వివరించినట్లు అవుతుంది. మరోవైపు ప్రభుత్వం తరపున నిరంతర యాక్టివిటీ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు సీఎం చంద్రబాబు. గత సర్కార్ హయాంలోని అక్రమాలను ఎక్స్ పోజ్ చేయడంతో పాటు వైసీపీ హయాంలో చేసిన అప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. వైసిపి సోషల్ మీడియాను కూడా కట్టడిచేస్తున్న కూటమి ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో ముందుకు వెళ్తోంది. గత టర్మ్‌తో పోలిస్తే ఈసారి చంద్రబాబు ఇటు ప్రభుత్వాన్ని, అటు పార్టీని రెండింటినీ దృష్టిలో పెట్టుకున్నట్లు కనబడుతోంది. హైపర్ యాక్టివ్ గా ఉంటే ఎపి పాలిటిక్స్ లో విమర్శలు, దూషణలు షరామామూలే కాగా.. ఈసారి ప్రభుత్వంపై ఆడంబరాలకంటే ఆచరణనే నమ్ముకుని నవ్యాంధ్ర భవితపై సరికొత్త ఆశలు కల్పిస్తోంది.

## ఏడాది పాలనపై గ్రౌండ్ ఏం చెబుతోంది?

కేసీఆర్ ఆయన విగ్రహం వేరు. నిగ్రహం వేరు. రాజకీయం వేరు. రణం వేరు. ఆయన మాట వేరు. సూటి వేరు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్షంగా కేటీఆర్, హరీశ్‌రావు ప్రభుత్వంపై పోరాడుతూ ఫుల్ యాక్టివ్‌గానే ఎపుడూ కనిపిస్తున్నా కేసీఆర్ కనబడడని లోటు స్పష్టంగా కనిపిస్తున్నది. ఒక్క లోక్ సభ ఎన్నికల ప్రచారంలో మినహా కేసీఆర్ పెద్దగా బయటకు వచ్చింది లేదు. సభకు బడ్జెట్ రోజు రావడం తప్పితే సభలో మాట్లాడింది లేదు. కేసీఆర్ పొలిటికల్‌గా యాక్టివ్‌గా లేని లోటు స్పష్టంగా తెలంగాణ రాజకీయ ముఖచిత్రంపై కనబడుతోంది. ఏడాదిపాలనపై గ్రౌండ్ నుండి ఫర్వాలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుండగా, ఈ ప్రభుత్వం వ్యతిరేకత పొందకపోవడమే పెద్ద విజయం. ప్రజా విజయోత్సవాల ద్వారా తమ శాఖల ప్రతిభ, విజయాలు మంత్రులు చెప్పుకోవడం, నిర్వహించిన సభలు వాతావరణాన్ని మార్చాయి. ఈ విషయంలో కేసీఆర్ బాటనే రేవంత్ ఎంచుకున్నట్లు స్పష్టమవుతోంది. ప్రజాపాలన విజయోత్సవాల్లో చేసింది చెప్పుకోవడానికే ప్రాధాన్యం ఇచ్చిన సీఎం ప్రతిపక్షాలపై రాజకీయ విమర్శలు చేస్తే అసలు విషయం మరుగున పడుతుందన్న భావనలో ఉన్నట్లు కనబడుతోంది. విజయోత్సవాల్లో ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తే మీడియా దాన్నే హైలెట్ చేస్తుందని, తాము చేసిన మంచి పనులు, సాధించిన విజయాలు ప్రజల్లోకి అంతగా వెళ్లవని ఫీడ్ బ్యాక్ అందుకున్నారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూటుమార్చి స్పష్టమైన పరిధిలో మాట్లాడుతున్నారు.



## ముసుగు వేయొద్దు!

**అసలే శీతకాలం.. దానికి ఫెంగల్ తుఫాను తోడవ్వడంతో 'చలి పులి' పంజా విసురుతున్నది. తేలికపాటి వర్షం కూడా కురుస్తుండటంతో.. చలి తీవ్రత మరింత పెరుగుతున్నది. దాంతో రాత్రయ్యిందంటే.. చిన్నాపెద్దా అంతా ముసుగు తన్ని పడుకుంటున్నారు. అయితే.. ఇలా తెల్లవార్లూ ముఖం నిండా దుప్పటి కప్పకొని పడుకోవడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఇలా చేయడం వల్ల అనేక సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. బెడ్‌షీట్‌తో ముఖం అంతా కవర్ చేసుకుంటే.. శ్వాస సమస్యలు ఏర్పడతాయనీ, ఫలితంగా గుండె కొట్టుకోవడంలోనూ మార్పులు వస్తాయనీ చెబుతున్నారు. శరీరానికి కావాల్సిన ఆక్సిజన్ పూర్తిస్థాయిలో అందక.. గుండె సమస్యలు తలెత్తవచ్చు.**

ఆరోగ్యవంతుల్లోనూ తలనొప్పి, వాంతులు, వికారం లాంటి సమస్యలు ఎదురవుతాయనీ, క్రమక్రమంగా ఆస్తమాకూ దారితీయొచ్చని చెబుతున్నారు. అంతేకాదు.. చలికాలంలో ఎక్కువగా బ్లాంకెట్లు, మందపాటి రగ్గులు వాడుతుంటారు. వీటిని ఉతకడం కష్టం కాబట్టి.. రెండుమూడు వారాలకు ఒకసారి ఉతకడానికి వేస్తుంటారు. దీంతో అవి మురికి కూపంగా, క్రిములకు అడ్డాగా మారిపోతాయి. వాటితో ముఖం నిండుగా కప్పుకొని పడుకుంటే.. శ్వాస సంబంధ సమస్యలు తలెత్తుతాయని అంటున్నారు. అందుకే.. రాత్రిపూట పూర్తిగా ముఖాన్ని కప్పుకొని పడుకోవద్దని సూచిస్తున్నారు.

PUSHPA 3 - THE RAMPAGE




## రూల్ నుండి సన్ దాకా..

పుష్ప రైజ్ అయినా రూల్ అయినా రాంపేజ్ అయినా సోషల్ మీడియాలో మాత్రం రచ్చ జరుగుతోంది. రెండుపార్ట్ లకే ఐదేళ్లు పడితే పుష్పఫ్యాన్స్ మాత్రం పదిపార్ట్ లకు ఐడియాలు, టైటిల్స్ రెడీ చేసేశారు. పార్ట్ లేదా పుష్ప అంటారా? పార్ 3 లేదా పుష్ప అంటారో మీ ఇష్టం.

పుష్ప 3 ది రాంపేజ్
పుష్ప 4 డెత్ ఆఫ్ పుష్ప
పుష్ప 5 రైజ్ ఆఫ్ శ్రీవల్లి
పుష్ప 6 రూల్ ఆఫ్ శ్రీవల్లి
పుష్ప 7 రాంపేజ్ ఆఫ్ శ్రీవల్లి
పుష్ప 8 డెత్ ఆఫ్ శ్రీవల్లి
పుష్ప 9 రైజ్ ఆఫ్ పుష్ప సన్
పుష్ప 10 రూల్ ఆఫ్ పుష్పసన్..

సోషల్ వాల్




## ఫర్ సపోజ్.. చేతిలో సీలింగ్ ఫ్యాన్

తెలుగుతల్లి ఏపీకి తల్లి కాదు, భాషకు.
తెలంగాణ తల్లి రాష్ట్ర సాధన అభిలాషకు
ప్రతిబింబం. ప్రస్తుత పరిస్థితులలో
తెలంగాణ తల్లి భావన అవసరమే లేదు.
మార్పు అంతకన్న అవసరం లేదు.
అనవసర చర్చలకు
ఆస్కారమివ్వడానికి తప్ప.
ఫర్ సపోజ్, రేపెప్పుడైనా వైసీపీ
తెలంగాణలో అధికారంలోకి వస్తే ఒక
చేతిలో సీలింగ్ ఫ్యాన్ పట్టుకుని
ఇంకోచేత్తో దాన్ని గిరగిరా తిప్పాల్సిన
తిప్పలొస్తయేమో ఆ తల్లికి!

**- రామక్రిష్ణ చౌడారపు, హైదరాబాద్**



సోషల్ వాల్

## భుజకీర్తులు బ్రతుకు మార్చవు

**- గుర్రం సీతారాములు**

**ఉద్యమం జోరుగా ఉన్న రోజుల్లో తెలుగు తల్లి మీద కేసీఆర్ ఒక పెద్ద అబాండం వేశాడు.**

**'ఎవనికి పుట్టిన తల్లి'**

ఆయన భాష యాస చూసి మోజు పడిన జనులు కేసీఆర్ మాట్లాడే భాషనే అధికారిక భాష అవుద్ది అని ఆశ పడ్డాం. పాలన మారాకా తెలుగు తల్లి విగ్రహానికి చేతిలో కలశం తీసి బాలనాగమ్మ చీర కట్టి (గులాబీ రంగు) బతుకమ్మ చేతిలో పెట్టి ఇదే తెలంగాణ తల్లి అన్నారు జనాలు నమ్మారు.
తెలుగు తల్లి తెలంగాణ తల్లి యెందుకు అయ్యింది నో ఒక్క సన్నాసి మాట్లాడ లేదు
ఎందుకంటే దొర కట్టిన చీర పెట్టిన నగలు పట్టిన బతుకమ్మ మూర్తీభించిన తెలంగాణ తల్లి కి చిరునామా కనుక.

**భాజాపా పెట్టుడు కానుక బారాసా భరోసా తెలంగాణ తల్లి..**
**ఇప్పడు పాలన మారింది చీర రంగు మారింది**
**నెత్తిన కిరీటం బతుకమ్మ మాయం అయ్యింది**

పాలన మారినప్పుడల్లా మారడానికి
అది అంగట్లో దొరికే మిఠాయి కాదు.
తరాల తండ్లాట
మజ్జ లో ఇంకిన అస్తిత్వం
అది మా పోరు మీరు కట్టిన చీరలు పెట్టిన
నగలు యేవీ శాశ్వతం కావు
కానీ ఈ భుజ కీర్తులు కిరీటాలు బతుకమ్మ లు బ్రతుకు మార్చవు
మీ చీకటి జెండాలు ఎజెండాలు ఏమైనా ఉండొచ్చు
తెలంగాణ తల్లి అంటే మీ దొడ్లో కట్టేసిన కట్టు బానిస కాదు..
మీ టేబుల్ మీద ఆష్ ట్రె కాదు

**అమ్మ కదా పెయ్యి మీద నగ నట్ర లేకున్నా బాగానే ఉంటది.**
**కచరా తల్లి కాంగ్రెస్ తల్లి రెండు వేరు వేరుగా ఉండవు**

యెవరో ఒకాయన ఆమె చేతి గుర్తుకు ఓటు వేయమని అడుగుతోంది అంటాడు.
ఇంకొకాయణ చీర కు అదనంగా రంగేస్తే మీ జెండా అవుద్ది అన్నాడు
కట్టుకున్న చీర మీద చేయి చూపిన స్త్రీ మీద మీ నైచ్యం అంతే

సరే ఇక్కడ డెబ్బై ఏళ్ల లో మారిన తల్లుల నగలు మార్చిన చీరె రంగులు చూపుతున్న..
కొత్త తల్లికి ఇప్పుడు కొత్తగా నెత్తిన కిరీటం తీసేసారు
ఇప్పుడు భూమి భళ్ళున పగిలి పోతుంది అన్నమాట..

**చేతిలో బతుకమ్మ మాయం అయ్యింది**
**ఇక నుండి తెలంగాన లో బతుకమ్మ కు అరిష్టం జరుగుద్ది..**
**చీర గులాబీ రంగు నుండి ఆకుపచ్చ రంగులోకి మారింది.**
**మీరు పుట్టక ముందే రంగులు ఉన్నాయి..**
**పగటి వేష గాళ్ళ లాగా పార్టీ జెండాలు పేర్లు ఊసర వెళ్ళు ల్లా మీరు మారొచ్చు**
**తల్లులు కట్టుకున్న వలువలు యే పాటివి ?**

గ్రామీణ ప్రాంతాలలో ప్రతి వూరిలో దేవతా విగ్రహాలు అభయ హస్తం తో ఉంటాయి..
దేవతలు అందరూ జెపిసి గా ఏర్పడి హస్తం పార్టీ లో చేరారు అన్నమాట..
మీరు మీ బ్రతుకులు.

**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
editor@mahaadaily.com | whatsapp- 7436939999

# విద్యార్థులకు రక్తపు వాంతులు

## శ్రీచైతన్య స్కూల్‌లో షాకింగ్ ఘటన

### బాత్రూంలో యాసిడ్ తోనే అని అనుమానం



**హైదరాబాద్, మహా :** మొన్నటి వరకు తెలంగాణ లోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాల్లో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు ఆస్పత్రులు పాలవుతూ.. కొందరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఆందోళన కలిగించాయి. తాజాగా ప్రైవేటు విద్యాసంస్థల్లోనూ షాకింగ్ ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. హైదరాబాద్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థలోనూ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. నగరంలోని చింతల్‌లో ఉన్న శ్రీ చైతన్య క్యాంపస్‌లోని పాఠశాల విద్యార్థులు రక్తపు వాంతులు చేసుకోవటం ఇప్పుడు సర్వత్రా ఆందోళనకరంగా మారింది. చాలా మంది విద్యార్థులు రక్తపు వాంతులు చేసుకుంటుండటంతో అప్రమత్తమైన యాజమాన్యం తల్లి తండ్రులకు తెలియకుండా హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో స్పందించి చికిత్స అందించటంతో పిల్లలకు ప్రాణాపాయం తప్పింది. అయితే ఈ విషయం విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియడంతో.. పెద్ద ఎత్తున క్యాంపస్ దగ్గరకు చేరుకొని ఆందోళన చేపట్టారు. లక్షల్లో ఫీజులు కట్టి తమ పిల్లలను జాయిన్ చేస్తే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించి పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడతారా అంటూ యాజమాన్యాన్ని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. తమ పిల్లలకు ఇంత జరిగితే.. కనీసం సమాచారం ఇవ్వకుండా దాచిపెడతారా అని నిలదీశారు. పిల్లలకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులంటూ నిలదీశారు. యాజమాన్యం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తల్లిదండ్రులు ఆందోళన చేపట్టడంతో.. విద్యార్థులను తల్లిదండ్రులతో ఇంటికి పంపించారు.

అయితే.. విద్యార్థులు రక్తపు వాంతులు చేసుకోవటానికి కారణం యాసిడ్ అని తెలుస్తోంది. శ్రీ చైతన్య క్యాంపస్ బిల్డింగ్‌లోని మూడో అంతస్తులో ఉన్న బాత్ రూంలో యాసిడ్ కింద పడింది. అయితే దాన్ని త్వరితగతిన క్లీన్ చేయకుండా సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్టు సమాచారం. దీంతో ఆ యాసిడ్ ఘాటుకు విద్యార్థులు తట్టుకోలేక రక్తపు వాంతులు చేసుకున్నట్టు సమాచారం. ఈ ఘటనలో సుమారు 15 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురైనట్లు తెలుస్తోంది. ఆస్పత్రి యాజమాన్యం ఫిర్యాదుతో కేసును నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఏబీవీపి ఆందోళనకు దిగడంతో కొంత సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ఎయిర్ షో కు భారీ ఏర్పాట్లు

## సి.ఎస్. శాంతి కుమారి.. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు లక్ష మంది మహిళలు హాజరు

**హైదరాబాద్, మహా :** ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఆదివారం నిర్వహించే ఎయిర్ షో కు భారీ సంఖ్యలో నగర ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున, వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా 8 వ తేదీన వైమానిక ప్రదర్శన, 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఏర్పాట్లపై సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్, అడిషనల్ సీపీ విక్రంజీత్ మాన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, విద్యా శాఖ డైరెక్టర్ వెంకట నర్సింహా రెడ్డి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ, భారతీయ వైమానిక దళం ఏర్పాటు చేస్తున్న ఎయిర్ షో లో తొమ్మిది సూర్యకిరణ్ విమానాలు పాల్గొంటాయని తెలిపారు. ఈ రకమైన విన్యాసం చేయగల సత్తా ప్రపంచంలో కేవలం 5 టీమ్ లకు మాత్రమే ఉందని, అందులో ఒక టీమ్ హైదరాబాద్ లో చేయటం రాష్ట్రానికే గర్వ కారణమన్నారు. ముఖ్యంగా, ముఖ్యమంత్రి తో పాటు, రాష్ట్ర మంత్రులు, వీవీఐపీలు, వైమానిక దళానికి చెందిన సీనియర్ అధికారులు ఈ ఎయిర్ షో వీక్షించడానికి హాజరవుతున్నందున విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఎయిర్ షో లో సూర్యకిరణ్ కు చెందిన తొమ్మిది విమానాలు పాల్గొంటాయని తెలిపారు. ఈ షోతోపాటు సాయంత్రం నిర్వహించే మ్యూజికల్ కాన్సర్ట్ కు నక్లెస్ రోడ్, పీవీ మార్గ్ లలో భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతారని, వీరి సౌకర్యార్థం ఇప్పటికే ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఎయిర్ షో అనంతరం రాహుల్ సింప్లి గంజ్ మ్యూజికల్ కాన్సర్ట్ కార్యక్రమానికి కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశమున్నందున, తగు మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని పేర్కొన్నారు.

### 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు రోజైన 9 వ తేదీ సాయంత్రం 6 గంటలకు సచివాలయంలో తెలంగాణా తల్లి విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారని తెలిపారు. సచివాలయ ఆవరణలో జరిపే ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి దాదాపు లక్ష మంది పాల్గొంటారని, ఇందుకు తగు ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ సూచించారు. ఆవిష్కరణ సందర్భంగా దాదాపు 150 మంది ప్రముఖులు ఆసీనులయ్యేలా ప్రధాన వేదిక తోపాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు మరో వేదిక ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణా తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులకు, నగర ప్రముఖులకు ఆహ్వానాలను సకాలంలో పంపాలని తెలిపారు. అనంతరం, ఈ కార్యక్రమాలకు హాజరయ్యే వారి వాహనాల పార్కింగ్, వారికి కనీస సౌకర్యాల ఏర్పాటు, తదితర అంశాలపై మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి, సీడీఎంఏ శ్రీదేవి, హైదరాబాద్, రంగా రెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. 9 వ తేదీన తెలంగాణా తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యే స్వయం సహాయ బృందాలు మహిళలు, ఇతరులందరూ మధ్యాహ్నం నాలుగున్నర లోగా సభా ప్రాంగణానికి చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. నెక్లస్ రోడ్, పీపుల్స్ ప్లాజా, గోశాల రోడ్, నిజాం కాలేజ్, పబ్లిక్ గార్డెన్ లలో పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేశామని నగర పోలీస్ అడిషనల్ కమీషనర్ విక్రంజీత్ సింగ్ మాన్ తెలిపారు. అయితే, ఈ కార్యక్రమానికి హాజరయ్యే మహిళలను ఎక్కువ దూరం నడవకుండా వేదిక సమీపంలో వాహనాలను అనుమతించి, అనంతరం పార్కింగ్ ఏర్పాట్లు చేపట్టాలని సి.ఎస్ సూచించారు.




# ఏనాడైనా కేసీఆర్ ప్రతిపక్ష పాత్రను పోషించారా?

## ఉమ్మడి పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు అధిక నష్టం

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, సామేలు, వేముల వీరేశం, లక్ష్మారెడ్డి, ఎంపీలు కుందూరు జయవీర్, చామలకిరణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 2014 జూన్ 2కు ఎంత ప్రాధాన్యత ఉందో.. 2023 డిసెంబరు 7కు అంతే ప్రాధాన్యత ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ కోసం పదవి త్యాగం చేసిన మహానుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ వచ్చే వరకు మంత్రి పదవి అవసరం లేదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదని అన్నారు. ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి నల్గొండ వ్యక్తేనని అన్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడల్లా సాయుధ రైతాంగ పోరాటం గుర్తొస్తుందని పేర్కొన్నారు. నల్గొండలో కృష్ణాజలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో నల్గొండ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన చెందారు. ఉమ్మడి పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు అధిక నష్టం జరిగిందన్నారు.

**నల్గొండకు కృష్ణా జలాలను తెచ్చి సస్యశ్యామలం చేస్తాం.**

"నల్గొండకు కృష్ణా జలాలను తెచ్చి సస్యశ్యామలం చేస్తాం. వరి వేస్తే.. ఉరేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ వ్యాఖ్యానించారు. మా హయాంలో వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చాం. మూడురోజుల్లోనే రైతులకు ధాన్యం అమ్మిన డబ్బులు చెల్లిస్తున్నాం. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. అత్యధిక ధాన్యం ఉత్పత్తి చేసి తెలంగాణ రికార్డు సృష్టించింది. గతంలో ఎమ్మెల్యేలను లాక్కొన్నా.. వెనుకడుగు వేయకుండా పోరాడాం. ఏడాదిలో ఏనాడైనా కేసీఆర్ ప్రతిపక్ష నేత పాత్ర పోషించారా?. గెలిస్తే ఉప్పొంగిపోవడం.. ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదు. గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినా.. ప్రజల్లో ఉండి ఎంపీగా గెలిచాను. గాలి బ్యాచ్ను కేసీఆర్ ప్రజలపైకి వదిలారు అని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి కార్యక్రమాలు వద్దంటే.. తెలంగాణ ఎలా ముందుకెళ్తుంది అని ప్రశ్నించారు. 15 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇస్తే అందులో నల్గొండ జిల్లాకు వేల ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. దేశ చరిత్రలో ఏడాది పాలనలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో



ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారని నిరూపిస్తే ఢిల్లీలో క్షమాపణలు చెబుతానంటూ సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వంపై జేపీ నడ్డా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సరిపోదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్త నల్గొండ జిల్లాలోనే రూ.2,400 కోట్లు రుణమాఫీ జరిగిందని వివరించారు. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. రూ.500కే సిలిండర్ ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే చెందుతుందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంచింది తమ ప్రజా ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఆత్మగౌరవంతో బతికేందుకు పోలీసులకు ఆదేశాలు ఇచ్చామని, సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారని హెచ్చరించారు. కేసీఆర్ కుటుంబం చేసిన అప్పులకు రూ.65 వేల కోట్ల వడ్డీ కడుతున్నామని వెల్లడించారు.

**మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం**

మూసీ కాలుష్యాన్ని ప్రక్షాళన చేసి తీరుతామంటే బీ ఆర్ ఎస్ అడ్డుపడుతోందని వివరించారు. మూసీ అడ్డుకునే ఏకలింగాన్ని మూసీలో ముంచండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటల నల్గొండ జిల్లా ప్రజలే మూసీ ప్రక్షాళనకు అడ్డువచ్చే వారిని చూసుకోవాలి అంటూ హాట్ కామెంట్స్ చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామంటూ.. పునరుజ్జీవనం చేసి గోదావరి జలాలు ఇస్తామని అన్నారు. కేసీఆర్ మూసీ ప్రక్షాళన వద్దంటే బీ ఆర్ ఎస్ పార్టీ ఉండదని సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.

**సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు**

సంక్రాంతి తర్వాత రైతుభరోసా నిధులు వేస్తాం. సన్నాలను పండిస్తే రూ.500 బోనస్ ఇస్తాం. రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేస్తాం. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ రైతులు పండించే సన్నాలనే రేషన్ దుకాణాల్లో పంపిణీ చేస్తాం. ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో సన్నాలనే భోజనానికి వినియోగిస్తాం.

# తెలంగాణలో భారీ వర్షాలు

**హైదరాబాద్, మహా:** అల్పపీడనం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఇప్పటికే ఆయా జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది. వాతావరణం చాలా చల్లగా ఉంది. హైదరాబాద్‌లో పలు చోట్ల చిరు జల్లులు కురిశాయి. రానున్న రెండు రోజుల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు చెప్పారు.

**భారీగా పెరిగిన చలి తీవ్రత**

తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత భారీగా పెరిగింది. వాతావరణం చల్లగా మారింది. ఆకాశం మేఘాలతో నిండిపోయింది. దక్షిణ, నైరుతి దిశగా వీస్తున్న గాలుల కారణంగా ఉష్ణోగ్రతలు మరింత కనిష్టానికి పడిపోతున్నాయి. తెలంగాణలో నిర్మల్, ఆదిలాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నిజామాబాద్, నల్లగొండ, సూర్యాపేట, హైదరాబాద్, వికారాబాద్ సహా మరికొన్ని జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. ఏపీలోనూ ఇదే పరిస్థితి ఉంది. పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం ప్రాంతాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది.

# ఆరు గ్యారంటీల అమలుకు సంక్రాంతి డెడ్ లైన్

## లేకపోతే గ్రామాల్లో తిరగనీయం

- 25 వేల పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చి 55 వేల పోస్టులు ఎలా భర్తీ చేశారు
- రేవంత్ మూర్ఖత్వంతో నిరుద్యోగుల బతుకులు సర్వనాశనమయ్యాయ్
- 6 గ్యారంటీలపై పాదయాత్రకు కాంగ్రెస్ సిద్ధమా?
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, మహా :** అర్బన్ నక్సల్స్ చేతిలో రేవంత్ సర్కార్ బందీగా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ లో మాదిరిగా భాగ్యనగర్ లోనూ హిందూ దేవాలయాలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. పరిస్థితి ఇట్లానే ఉంటే భాగ్యనగర్ మరో బంగ్లాదేశ్ గా మార్చే కుట్రలకు తెరదీశారని అన్నారు. రేవంత్ రెడ్డి వాడుతున్న భాష, ఆడుతున్న అబద్ధాలను చూసి తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ కూ మూడో స్థానం తథ్యమన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎగిరేది కాషాయ జెండాయేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భాష, నడవడిక చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు. సీఎంగా గుర్తించడం లేదని. ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు చేయలేదన్నారు. ఇంకా 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ అమలు చేయలేదని, వ్యవసాయ మంత్రే ఇది నిజమని ఒప్పుకున్నారన్నారు. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామని ఎగ్గొట్టారన్నారు. మహిళలకు తులం బంగారం, స్కూటీ ఇస్తామన్నారని, కోడలికి రూ.2500లు, అత్తామామలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామన్నారని గుర్తు చేశారు. ఎంతమందికి ఇచ్చారో చెప్పే దమ్ముందా అని నిలదీశారు. యూత్ డిక్లరేషన్ పేరుతో 2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తామన్నారని, రేవంత్ నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలాడుతున్నరని మండిపడ్డారు. టీఎస్పీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి సాక్షాత్తు 13 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం, 12 వేలు మాత్రమే భర్తీ చేస్తామని వెల్లడించారని, అవిగాక డీఎస్సీ పేరుతో మరో 10 వేల ఉద్యోగాలను భర్తీ చేశారన్ారు. మహా అంటే 25 వేలకు మించి ఉద్యోగాలను భర్తీ చేయని రేవంత్ ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఎట్లా చెప్పుకుంటారని నిలదీశారు. ఒక్కో నిరుద్యోగికి రూ.4వేల భ్రుతి ఇస్తానన్నడు. ఏడాది కాలంగా ఒక్కో నిరుద్యోగ తమ్ముడికి రూ.48 వేల బాకీ పడ్డారన్నారు.

కొత్త ఉద్యోగాల సంగతి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతున్నారని, 6,500 మంది పార్ట్ టైం లెక్చరర్లను నిర్ధాక్షిణ్యంగా తొలగించారన్నారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వడం లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో చాక్ పీసులు కొనే పరిస్థితి లేదన్నారు. గురుకులాల్లో పురుగుల అన్నం, ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని దుస్థితి నెలకొందన్నారు. ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తానని మోసం చేశారని, ఒక్కో తండాకు ఏటా రూ.25 లక్షలిస్తానని మాట తప్పిందని పేర్కొన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో ఏటా బీసీ బడ్జెట్ ను రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తానని రాహుల్ గాంధీ చేసిన ప్రకటనను కూడా అమలు చేయలేదన్నారు. సంక్రాంతిలోగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడిని గల్లీలో తిరగనీయమని సంజయ్ హెచ్చరించారు. తెలంగాణలో జరిగే ప్రతి అభివృద్ధి పనులకు నిధులిస్తోంది కేంద్రమేనని, గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనులకు నిధులిస్తోందని, మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు నిధులిస్తోంది కేంద్రమేనని పేర్కొన్నారు. రేషన్ బియ్యం, వడ్ల కొనుగోలు పైసలన్నీ మోదీ ప్రభుత్వం ఇస్తోందని, అయినా ప్రధాని ఫోటో పెట్టకుండా ఇందిరమ్మ, సోనియమ్మ పేరుతో రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడని విరుచుకుపడ్డారు. ఏడాదిలో పేదలందరికీ ఇండ్లు కట్టిస్తామన్నారని గుర్తు చేస్తూ ఒక్క ఇల్లు అయినా కట్టించారా? నరేంద్రమోదీ ప్రభుత్వం లక్షల ఇండ్లు మంజూరు చేస్తే ఆ నిధులను ఆనాడు బీఆర్ఎస్ సర్కార్ దారి మళ్లిస్తే...ఈనాడు ముగ్గు పోసి ఇల్లు కట్టకుండా మోసం చేస్తున్న ఘనత కాంగ్రెస్ దేనని అన్నారు, ఇండ్లకు నిధులిస్తున్నది నరేంద్రమోదీ ప్రభుత్వం అనే విషయాన్ని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయండని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే. ఇద్దరూ కుమ్మక్కయ్యారని, కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగితే కాంప్రమైజ్ అయ్యారన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తే అరెస్టుల్లేవు? ఈ ఫార్ములా కార్ల రేసులో స్కాం జరిగితే చర్యల్లేవు. గొర్రెల, బర్రెల స్కాం జరిగితే చర్యల్లేవు. రాష్ట్రంలో ఆర్కే పాలన కొనసాగుతోంది (రేవంత్ రెడ్డి, కేసీఆర్). ఈ రెండు కుటుంబాల మధ్య రాజకీయ, వ్యాపార లావాదేవీలు నడుస్తున్నాయి. ఆ లావాదేవీలను బయట పెట్టేందుకు మేం సిద్ధం. ఈ రెండు పార్టీల కుమ్మక్కు రాజకీయాలు తెలిసే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టారు. 8 ఎంపీ సీట్లు గెలిపించారు. కాంగ్రెస్ పార్టీకి సంక్రాంతి వరకు డెడ్ లైన్. ఆ తరువాత హామీలను అమలు చేసేదాకా గ్రామాల్లో తిరగనీయం.

# తెలంగాణలో మళ్లీ భూకంపం

## వారంలో రెండవసారి ప్రకంపనలు

### భూకంప తీవ్రత రెక్టార్ స్కేల్ పై 3. 1గా నమోదు



**హైదరాబాద్, మహా :** మరోసారి భూకంపం వచ్చింది. ఈసారి తెలంగాణలోపైనే ప్రభావం చూపింది. మొన్నటికి మొన్న భూకంపం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేసింది. ప్రజలను భయాందోళనలకు తీవ్ర గురి చేసింది. ఇళ్ల నుంచి బయటికి పరుగులు పెట్టేలా చేసింది. జనం చాలాసేపటి వరకు రోడ్ల మీదే గడిపాల్సి వచ్చింది. కంపించింది కొన్ని సెకెన్ల పాటే అయినప్పటికీ దాని ప్రభావం జనంపై తీవ్రంగా పడింది. భూకంపం తర్వాత చాలాసేపటి వరకు ఇళ్లల్లోకి వెళ్లడానికి భయపడ్డారు. తెలంగాణలోని ములుగు జిల్లాలో భూకంప తీవ్రత అధికంగా కనిపించింది. రిక్టర్ స్కేలుపై 5.3గా రికార్డయింది. ఉపరితలం నుంచి 40 కిలోమీటర్ల దిగువన ఫలకాల్లో చోటు చేసుకున్న పెను కదలికల వల్ల భూకంపం సంభవించినట్లు నేషనల్ సెస్మాలజీ సెంటర్ తెలిపింది. అదే సమమయంలో ఏపీ, తెలంగాణల్లో ఈ భూప్రకంపనలు సంభవించాయి. కొన్ని చోట్ల రెండు సెకెన్ల పాటు భూమి ప్రకంపించింది. శనివారం మధ్యాహ్నం 12.15 నిమిషాలకు మహబూబ్‌నగర్ జిల్లా కౌకుంట్ల మండల పరిధిలోని దాసరిపల్లి కేంద్రంగా పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. భూమి లోపల సుమారు 10 కిలో మీటర్ల లోతున భూకంపం వచ్చినట్లుగా నేషనల్ ఫర్ సిస్మోలజీ అధికారులు వెల్లడించారు. రిక్టార్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్టు అధికారులు తెలిపారు. ఒక్కసారిగా భూప్రకంపనలతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. ఏం జరుగుతుందో తెలియక ఆందోళన చెందారు. సుమారు 50 ఏళ్ల తరువాత తెలంగాణలో భూకంపం సంభవించడం సర్వత్రా ఆందోళనకరంగా మారింది. మూడు రోజుల గ్యాప్‌లోనే రెండోసారి భూమి కంపించటం ఇప్పుడు రాష్ట్ర ప్రజలను ఆందోళనకు గురి చేస్తోంది.

**భూకంపాలకు కారణమిదే..**

భూకంపాలు సంభవించే ప్రాంతాలను వాటి తీవ్రత దృష్ట్యా జోన్2, జోన్3, జోన్4, జోన్5 అంటూ 4 జోన్లుగా విభజించారు. వీటిల్లో జోన్5 అత్యంత భూకంప క్రియాశీల ప్రాంతం కాగా.. జోన్2 మాత్రం అతితక్కువ తీవ్రత కలిగిన ప్రాంతం. అయితే.. తెలంగాణ రాష్ట్రం అతి తక్కువ స్థాయి భూకంపాలు సంభవించే జోన్2లోనే ఉంది. కాగా.. గోదావరి పరివాహక ప్రాంతంలో ఫాల్ట్ జోన్ ఉంది. ఇది భూకంపానికి కారణమవుతోంది. భూమి అంతర్భాగంలో రెండు బ్లాకులు ఒకదానితో ఒకటి అకాస్మాత్తుగా జారిపోయే ప్రదేశాన్ని ఫాల్ట్ జోన్ అంటారు. ఒక్కోసారి అంతర్భాగంలో సర్దుబాటుల కారణంగా విడుదలయ్యే అపారమైన శక్తే.. భూకంపాలుగా వస్తుంది. గోదావరి బేసిన్‌లో పలు చోట్ల పగుళ్లు, లోపాలు ఉన్నట్లు భూకంప శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇవే ఈ ప్రాంతంలో భూకంపాలకు కారణమవుతున్నట్టుగా.. నిపుణులు అంచనా వేస్తున్నారు.

## 50 వేల ఎకరాల్లో ఫోర్త్ సిటీ

50 వేల ఎకరాల్లో కొత్త సిటీ నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఎయిర్పోర్టు కూత వేటు దూరంలో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తామన్నారు. ఫోర్త్ సిటీని కట్టే బాధ్యత తనది అని సీఎం అన్నారు. ఫోర్త్ సిటీలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మూసీని ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరణ

అంతకు ముందు నార్కట్పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు పైలాన్ను ముఖ్యమంత్రి రేవంత్ ఆవిష్కరించారు. 17ఏళ్ళుగా ఈ ప్రాజెక్టు కోసం ప్రజలు ఎదురుచూస్తుండగా, సీఎం దీనిని సాకారం చేశారు. ప్రత్యేక పూజలు చేసి గంగమ్మకి పూలు చల్లారు. సీఎం వెంట ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నారు.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్ జాతికి అంకితం

సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దామరచర్లలోని యాదాద్రి థర్మల్ ప్లాంట్ యూనిట్-2 ఫాటో ప్రదర్శనను సీఎం తిలకించారు. యాదాద్రి థర్మల్ ప్లాంట్ రెండో యూనిట్ను ముఖ్యమంత్రి జాతికి అంకితం చేశారు. వైటీపీఎస్ పనులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పరిశీలించారు.

# సింపుల్.. సీఎం



**హైదరాబాద్, మహా:** ఆయన సింపుల్. ఆడంబరాలకు దూరం. దుబారాకు వ్యతిరేకం. దుర్వినియోగం గిట్టదు. ఆర్భాటాలు పట్టవు. తన సొంత ఇంటినుండే అందరూ చూస్తుండగానే.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఏడాదికాలం పూర్తిచేసుకున్నారు. జూబ్లీహిల్స్ లోని తన నివాస నుండి వెళ్ళే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో పాటు ఏడాదికాలంగా తన మార్క్ పరిపాలన సాగిస్తున్నారు. అక్కడే కేంద్రమంత్రులను కలిశారు. దేశవిదేశీ ప్రతినిధులు, అధికారుల సమీక్షలు, మంత్రులతో కీలక భేటీలు, శాఖల వారీ కీలక నిర్ణయాలు.. రాష్ట్ర ప్రగతిని, మలుపును తిప్పే ఎన్నో సంఘటనలకు ఆ ఇల్లే కేంద్రమైంది. గతంలో కేసీఆర్ విలాసవంతమైన రాజభవనాలను తలపించే ప్రగతిభవన్ ను నిర్మించగా, రేవంత్ రెడ్డి అందుకు భిన్నంగా తన సొంత నివాసాన్నే అధికారిక నివాసంగా చేసుకుని సింపుల్ గా పరిపాలన సాగిస్తున్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ నిర్విరామంగా పనిచేస్తున్నారు. గత ముఖ్యమంత్రికి భిన్నంగా అధికారంలోకి వచ్చాక మరింతగా కష్టపడుతున్నారు. ప్రతీరోజూ 18గంటలకు పైగా కష్టపడుతూ ఓ వైపు పాఠశాలకు వెళ్ళే విద్యార్థిలా సచివాలయానికి వెళ్ళి సమీక్షలు చేస్తూ, ప్రతీరంగంలో తనదైన ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతుంటాయి. ముఖ్యమంత్రులు మారుతుంటారు. కానీ కొన్ని ప్రభుత్వాలు మాత్రమే ప్రజా ప్రభుత్వాలుగా చరిత్రలో నిలిచిపోతాయి. కొందరు ముఖ్యమంత్రులు మాత్రమే చరిత్రలో తమకంటూ ప్రత్యేకపేజీని లిఖించుకుంటారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే కోవలో వెళ్తోంది. ముఖ్యంగా ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... నాటి వైఎస్ పాలనను గుర్తుచేస్తూ అన్నివర్గాల ప్రశంసలు పొందుతున్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు భిన్నమైన పంథాలో రేవంత్ తనదైన మార్క్ ప్రదర్శిస్తున్నారు. మనలో ఒకడే సీఎం.. అండగా నిలవాలి మనం అన్న భావన కలిగేలా నిరంతరం పనిచేస్తున్నారు. కేసీఆర్ రాజమహల్ తరహాలో నిర్మించిన ప్రగతిభవన్ ను ప్రజాభవన్ గా మార్చి డిప్యూటీసీఎంకు, ప్రజావాణి నిర్వహణకు, మంత్రి సీతక్కకు కేటాయించారు.

**అందరివాడు**

అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తూ సీఎం రేవంత్ అందరివాడుగా పేరు తెచ్చుకుంటున్నారు. రేవంత్ తో పాటు మంత్రులు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు సమావేశాలతో అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేస్తూ.. పాలనలో తమ మార్క్ చూపిస్తున్నారు. మాట తప్పని మడమ తిప్పని నిర్ణయాలతో హామీలను అమలుచేస్తున్న సీఎం రేవంత్ ను సబ్బండ వర్గాల గుండెల్లో పెట్టుకుంటున్నారు. యావత్ తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలతో కాంగ్రెస్ సర్కారు కొలువు దీరింది. రేవంత్ హయాంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు తీస్తున్నాయి. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి డిసెంబర్ 7వ తేదీన అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధే తన ఎజెండాగా ముందుకు సాగుతున్నారు. ప్రజలతో మేకమవుతూ... వారి కష్ట, సుఖాల్లో తోడునీడగా కొండంత నిలుస్తున్నారు. అపుడే ఏడాది కాలాన్ని పూర్తిచేసుకున్నారు.

**కంచెలు తొలగించి**

ప్రగతిభవన్ ముందున్న ఇనుపకంచెలను తొలగించడంతో తెలంగాణలో అసలైన ప్రజాపాలన మొదలైంది. ఏ ప్రగతి భవన్ లో సామాన్యులకు ఎంట్రీ దక్కలేదో అదే ఇప్పుడు మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ గా మారింది. ప్రజావాణి పేరుతో ప్రజలందరూ తమ కష్టాలను చెప్పుకునే సరైన వేదికను ప్రభుత్వం కల్పించింది. ప్రతి వారంలో రెండు రోజులు ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు చెప్పుకునే అవకాశాన్ని ఈ ప్రభుత్వం కల్పించింది. ప్రజాపాలనలో ఇదొక చారిత్రాత్మమైన ముందడుగుగా చెప్పవచ్చు.

**విజయప్రస్థానం**

తొలి ఏడాది దిగ్విజయంగా పూర్తి చేసుకున్న రేవంత్ సర్కారు ఈ ఏడాదిలో ఎన్నో విజయాలను సాధించింది. గ్యారెంటీలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందింది. ఫ్రీ ఆర్టీసీ బస్సు లాంటి వినూత్నమైన, విప్లవాత్మకమైన పథకంతో ఆడబిడ్డల ఆశీర్వాదాన్ని పొందింది. ఫ్రీ కరెంటుతో నిరుపేదలకు వెలుగులిస్తోంది. రుణమాఫీతో రైతుప్రభుత్వంగా పేరు తెచ్చుకుంది. ఇలాంటి ఎన్నో పథకాలు రేవంత్ పాలనలో ప్రజలకు అందాయి. అందుకే ఏడాది పూర్తవుతున్న సందర్భాన్ని సంబరంగా జరుపుకుంటోంది కాంగ్రెస్ సర్కారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా హైదరాబాద్ తో పాటు అన్ని జిల్లాల్లోనూ భారీ ఎత్తున సెలబ్రేషన్స్ కు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవ సభలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో ప్రజలు భారీగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా వేలకోట్ల పనులకు శ్రీకారం చుడుతున్నారు.

**ఇది సార్.. మా బ్రాండ్**

సీఎం రేవంత్ రెడ్డి అంటే తెలంగాణలో ఇప్పుడు ఒక బ్రాండ్. అంతలా ఆయన బ్రాండు వాల్యూ పెరిగింది. ఆయన చేసిందే చెబుతారు. చేయగలిగిందే చెబుతారు. మాటలతో ఏమార్చడం.. అబద్ధాలను నిజాలుగా చేసి చూపడం ఆయనకు ఇష్టం ఉండదు. అందుకే ఈ ఏడాదికాలంలో ఆయన పాలన ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. అది ఫ్రీ బస్ అయినా... రైతు రుణాలను మాఫీ చేసినా... ఫ్రీ కరెంటు ఇచ్చినా .. ఇలా ప్రతి అంశంలోనూ రేవంత్ ప్రత్యేక ముద్ర కనిపించింది.

## భవిష్యత్తు రూపశిల్పి

ఈ ఏడాది కాలంలో వినూత్నమైన అంశాలను సీఎం రేవంత్ రెడ్డి టచ్ చేశారు . హైడ్రా, మూసీ ప్రాజెక్టు అంశాలను తన భుజస్కంధాలపై వేసుకున్నారు. ఆయన స్థానంలో వేరే వాళ్లుంటే కచ్చితంగా ఈ రెండు అంశాలు ప్రభుత్వానికి బ్యాక్ ఫైర్ అయ్యేవి. కానీ ఆ రెండు అంశాలను చాలా బాగా డీల్ చేశారు సీఎం రేవంత్. హైడ్రా విషయంలో ప్రజల మన్ననలు పొందగలిగారు. అలాగే మూసీ ప్రాజెక్టుపై ప్రతిపక్ష పార్టీలు ఎన్ని దుష్ప్రచారాలు చేసినా.. ప్రజలను మాత్రం తనవైపు తిప్పుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. మూసీ పరీవాహక ప్రాంత ప్రజలు ఇప్పుడు సీఎం రేవంత్ కు మద్దతు పలుకుతున్నారంటే అది ఆశామాషీ అంశం కాదు. ఫ్యూచర్ సిటీ, స్కిల్ యూనివర్శిటీ ముఖ్యమంత్రి దార్శనికతకు నిదర్శనాలు.

# ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ప్రదర్శనలు

ఆకట్టుకున్న డాగ్ స్క్వాడ్ షో.. ఆలోచింపచేసిన బ్యానర్లు

పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థినీ విద్యార్థులు..ఆసక్తిగా స్టాళ్లను తిలకించిన స్టూడెంట్స్




**ఆదిలాబాద్ మహా :** శాంతిభద్రతల పరిరక్షణ కోసం రాజీలేకుండా పోలీస్ యంత్రాంగం విధులు నిర్వర్తిస్తోందని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా విశేష కృషి చేస్తోందని ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరవ్వగా ఆయనకు పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అతిథులు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో ఆలపించారు. తర్వాత పోలీస్ డిపార్ట్మెంట్ లో వినియోగించే 100 డయల్, బ్లూ కోర్ట్, అత్యవసర సమయాలలో వాడే వజ్ర, బుల్లెట్ రెసిస్టెన్స్ వాహనాలను ప్రదర్శించారు. సంగీత పరికరాలతో కళాకారులు కళా ప్రదర్శన చేపట్టి ఆహుతుల ను ఆకట్టుకున్నారు. అనంతరం డాగ్ స్క్వాడ్ బృందం ఆధ్వర్యంలో పోలీసు జాగిలాలు చేసే విధులు, మాదక ద్రవ్యాలను గుర్తించడం, మత్తు పదార్థాలను గుర్తించడం వంటి ప్రదర్శన చూపరులను ఉత్సాహపరిచింది. అనంతరం బెల్ ఆఫ్ ఆర్మ్స్ ,డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ,బ్యాండ్ టీం , బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ , యాంటీ డ్రగ్స్ మీజర్స్ , పోలీస్ కళాజాత,షీ టీమ్ ,ఐటీ అండ్ కమ్యూనికేషన్ , ఫింగర్ ప్రింట్స్ , క్లూస్ టీమ్ ,పీఎస్ ఫంక్షనింగ్ ,సైబర్ క్రైమ్స్ అండ్ కోఆర్డినేషన్ ,ట్రాఫిక్ పోలీస్ , ఫ్లెక్సీస్ పై ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్లను పరిశీలించి పనితీరుపై అతిథులు, విద్యార్థులు అడిగితెలుసుకున్నారు. తదుపరి దొంగతనాల నివారణకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన ఒక వీడియో సిడిని ఆవిష్కరించారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండేందుకు అవగాహన పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రెండవ బెటాలియన్ కమాండెంట్ నితికా పంత్, జిల్లా ఫారెస్ట్ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఉట్నూర్ అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మట్ , ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి డిసిసిబి చైర్మన్ అడి భోజారెడ్డి, జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యులు, అదనపు ఎస్పీ సురేందర్రావు, డీఎస్పీలు జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, హసిబుల్లా, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి. వెంకటి, టి. మురళి, ఎన్ చంద్రశేఖర్, సిబ్బంది పలు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా పాలనకు మంచి ప్రజా స్పందన.. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ముందుగా ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ప్రజా పాలన విజయోత్సవ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను.జిల్లాలోని 114 గ్రామాలలో కళాజాత ద్వారా ప్రభుత్వ పథకాలతో పాటు ప్రజా పాలన గురించి ప్రచారం నిర్వహించాము. మొదటి రోజున స్కూల్ విద్యార్థులతో విజయోత్సవ ర్యాలీ కూడా పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. పిల్లలకు ప్రజాపాలనపై వ్యాస రచన పోటీలు కూడా చేపట్టాము. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గత 22 రోజులుగా రోజుకో కార్యక్రమంతో ప్రజా పాలన పట్ల ప్రజలకు మంచి అవగాహన కల్పించాము. ప్రజల్లో కూడా మంచి స్పందన కనిపించింది. వైద్యవిజయోత్సవం సందర్భంగా రిమ్స్ లో డీఎమ్ఎల్టీ , ఆప్టోమెట్రస్ కోర్సులను ప్రారంభించాము.అలాగే ట్రాన్స్ జెండర్ క్లీనిక్ లు కూడా ఏర్పాటు చేసాము. మారుమూల ప్రాంతాల ప్రజల కోసం కొత్త అంబులెన్స్ లు కూడా రావడం జరిగింది. ప్రజా పాలన విజయోత్సవాలలో అన్ని విభాగాలను ఇంటరాక్ట్ చేసి చాలా అద్భుతంగా కార్యక్రమాలు చేసాము. అలాగే నేడు పోలీస్ శాఖ విజయోత్సవం జరుపుకుంటున్నం. ఇవాళ్టినుండి గ్రామాల్లో సీయం కప్ కూడా మొదలు పెట్టాము. రేపు ఇందిరా మహిళా శక్తి జిల్లా సమైఖ్య సమావేశం ఉంటుంది.9న హైదరాబాద్ లో జరగబోయే ముగింపు వేడుకలు , తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయాలని ప్రజలను కోరాము.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వివరాల నమోదులో పొరపాట్లు చేయొద్దు

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు, మహా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులను గుర్తించడానికి ఇండ్ల స్థలాల వివరాల నమోదు కీలకమని, నమోదు సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వొద్దని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ (ఇంచార్జ) సంపత్ రావు తో కలిసి జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, జీపీ కార్యదర్శులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల పై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటి స్థలాన్ని పరిశీలించి ధ్రువీకరణ పత్రాలను, లబ్ధిదారుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వివరాలను సేకరించాలని సూచించారు. లబ్ధిదారులు ఇండ్ల వద్ద లేనిపక్షంలో వలస వెళ్లిన వారికి సెల్ ఫోన్ ద్వారా వివరాలను సేకరించాలని, వివరాల సేకరణను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా వివరాలను సేకరించాలని, ఎలాంటి తప్పులు లేకుండా పూర్తిచేయాలని అన్నారు.

# కష్టపడి పనిచేసే వారిని పార్టీ గుర్తిస్తుంది

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్**

**యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ అధ్యక్షుల ఎన్నిక**

**ములుగు మహా :** కష్టపడి పనిచేసే వారిని పార్టీ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని, సముచిత స్థానాన్ని కల్పించి వారి సేవలను ఎక్కువ మందికి చేరేలా చూస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. మంత్రి సీతక్క, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ల సూచనల మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ అధ్యక్షునిగా మారం సుమన్ రెడ్డిలను నియమించారు. శనివారం నూతన అధ్యక్షులను రవిచందర్ శాలువాతో సత్కరించారు. పేదలకు సాయం చేసేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని రవిచందర్ సూచించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఇస్సాన్ ఖాన్, సుమన్ రెడ్డి మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, అన్ని మండలాల యూత్ అధ్యక్షులు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆటోల బందుకు సంపూర్ణ మద్దతు

**మంగపేట డిసెంబర్ 07, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై నిరసనగా డిసెంబర్ 7 న తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ పిలుపుమేరకు వారికి మద్దతుగా మండలంలోని పలు గ్రామాల ఆటో డ్రైవర్లు శ్రీ చైతన్య ఆటో యూనియన్ సభ్యులు సంపూర్ణ మద్దతును తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆటో నడుపుకొని కుటుంబాన్ని కొనసాగిస్తున్న పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆటో డ్రైవర్లు జీవితం అర్ధరాయిధం అయింది ఆటో నమ్ముకొని బ్రతుకుదామని అప్పులు చేసి ఫైనాన్స్ తీసుకొని ఆటో కొనుక్కుంటే మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆటో డ్రైవర్ల జీవిత లతో ప్రభుత్వం ఆడుకుంటుందని వారి బాధలను వ్యక్తపరిచారు. ఇక మీదైనా ప్రభుత్వం మా కుటుంబాలను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్త బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించి ఆటోలు బంద్ చేసి విజయవంతం చేశారు

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**జేఏసీ కార్యదర్శి వేల్పుల నరేష్**




**ములుగు, మహా :** ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు రూ.20లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ జిల్లా కార్యదర్శి వేల్పుల నరేష్ డిమాండ్ చేశారు. శనివారం ములుగులో ములుగు జిల్లా ఆటో యూనియన్ జేఏసీ డ్రైవర్లు, ఓనర్స్ స్వచ్ఛంద బంద్ నిర్వహించి డీఎల్ ఆర్ గార్డెన్స్ నుంచి ఏరియా ఆస్పత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. ఆటో కార్మికులకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక ప్యాకేజీతో హెల్త్ కార్డులను జారీచేసి కార్పొరేట్ ఆస్పత్రులలో చికిత్స అందించే విధంగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని పేర్కొన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన లేదు

## ప్రభుత్వం సమీక్షించుకోవాలి

**ప్రజాగాయకురాలు విమలక్క**



ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాలించడం లేదని ప్రజా గాయకురాలు విమలక్క అన్నారు. ప్రభుత్వంపై నిరసన మొదలైందన్నారు. ఎక్కడ విజయం సాధించారని విజయోత్సవాలు చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం తన పనితీరుపై సమీక్షించుకోవాలని హితవుపలికారు. ఏం హామీలు ఇచ్చాం.. ఏం చేస్తున్నామని ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలన్నారు. ఎన్ కౌంటర్లు లేని తెలంగాణ కావాలని పోరాడితే వరుసగా ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ప్రభుత్వం సమీక్షించుకోవాలని విమలక్క వ్యాఖ్యలు చేశారు.

# పోలీస్ అంటే ప్రజలకు ఒక భరోసా..

## జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా నేడు జిల్లా పోలీస్ శాఖా తరపున విజోత్సవాలు చాలా బ్రహ్మాండంగా జరుపుకున్నాం. ఈ సంవత్సరంలో జిల్లా పోలీస్ శాఖ సాధించిన ఆచివ్ మెంట్స్ కు సంబంధించి అన్ని విభాగాల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేసాం.ప్రధానంగా యాంటీ డ్రగ్స్ లో భాగంగా ఇటీవల గంజాయిని చాలా పెద్ద ఎత్తున పట్టుకున్నాం.దాదాపు రెండున్నర కోట్ల విలువైన 1000 కిలోలకు పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నాము. గత ఏడాదితో పోలిస్తే ఇది అతి పెద్ద యాచివ్ మెంట్ .అంతే కాకుండా సైబర్ క్రైమ్స్ పై ప్రజలకు మంచి అవగాహన కల్పిస్తున్నాము. క్విక్ రెస్పాన్స్ తో రెండు మూడు కేసుల్లో మనీ రికవరీ కూడా చేసాం. ఈ రోజు ప్రజలకు విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ విధి నిర్వహణ గురించి మరింత అర్ధమయ్యేలా స్టాల్స్ ద్వారా అవగాహన కల్పించాం. పోలీస్ కళాబృందం ద్వారా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. దొంగతనాలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. తాళం వేసిన ఇళ్లనే దొంగలు టార్గెట్ చేస్తారు కాబట్టి పోలీస్ లకు ముందుగా ఇన్ఫర్మేషన్ ఇస్తే దొంగతనాలను అరికట్ట వచ్చు. పోలీస్ మంచి ప్రజలకు నేస్తం, రౌడీ షీటర్స్,అసాంఘీక కార్యకలాపాలకుపాల్పడేవారిపట్ల , శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల క్రిమినల్ యాక్టివిటీస్ చేసేవారి పట్ల చాలా కఠినంగా ఉంటాం. సైబర్ క్రైమ్స్ పట్ల జిల్లాలో దాదాపు 900 అవేర్నెస్ కార్యక్రమాల ద్వారా 10 వేల మందికి పైగా అవగాహన కల్పించాం. ఆన్ లైన్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 నంబర్ కు కాల్ చేయాలి. మోసాలకు గురికాకుండా చేయాల్సినవి ,చేయకూడనివి తెలిపే పోస్టర్ సైతం రిలీజ్ చేసాం. ప్రజల భద్రతే మా పరమాధిగా పని చేస్తాం.

# వేములవాడలో కోడెల అక్రమ విక్రయం

## స్పందించిన మంత్రి కొండా సురేఖ.. కోడెలను విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదన్న మంత్రి

**కోడెల నిర్వహణకు మార్గదర్శకాలను రూపొందించామన్న మంత్రి**

**మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను ఇస్తున్నట్లు వెల్లడి**



**హైదరాబాద్, మహా :** వేములవాడ దేవస్థానంలో కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని తెలంగాణ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రభుత్వంపై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారం చేస్తున్నారని, ఈ వార్తలను ఖండిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంతో వాటిలో కొన్ని మరణించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలోనే మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణకు విధివిధానాలను రూపొందించేందుకు మే నెలలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్‌గా, పలువురు సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ మార్గదర్శకాలను రూపొందించిందన్నారు. ఈ మేరకు జీవోను కూడా విడుదల చేసినట్లు చెప్పారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, సంబంధిత మండల వ్యవసాయాధికారి జారీ చేసిన ధృవీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా ఉంటే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున ఇస్తున్నామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సీసీ ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. తమ ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణ చేపడుతోందన్నారు. కోడెలను అక్రమంగా విక్రయించారంటూ వచ్చిన వార్తలు వట్టివే అన్నారు. సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించాలని అధికారులకు సూచిస్తానని తెలిపారు. కోడెల పంపిణీకి వచ్చిన దరఖాస్తులను కూడా అలాగే పంపించామన్నారు. మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను ఇచ్చినట్లు చెప్పారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదన్నారు. దేవస్థానంలోని ప్రతి కోడెకు ట్యాగ్ ఉంటుందని, అలాంటి కోడెలు బయట ఎక్కడా దొరకలేదన్నారు. దీనిపై దేవస్థానం కూడా స్పష్టతనిచ్చిందన్నారు.

# మరో వివాదంలో మంత్రి కొండా సురేఖ

## పశువుల వ్యాపారికి రాజన్న కోడెల అప్పగించారని ఆరోపణలు.. బర్తరఫ్ చేయాలని డిమాండ్..!

**కరీంనగర్, మహా :** మంత్రి కొండా సురేఖ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై తీవ్ర వ్యాఖ్యలు చేసి పరువు నష్టం దావాలు ఎదుర్కొంటున్న మంత్రి కొండా సురేఖను వివాదాలు వెంటాడుతూనే ఉన్నాయి. తాజాగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని కోడెల వివాదంలో మంత్రి కొండా సురేఖ పేరు వినిపిస్తోంది. కోడెల పంపిణీలో ఆలయ ఈఓ వినోద్ రెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే కోడెలు దారి తప్పుతున్నాయని ఆరోపిస్తూ విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకుల ఫిర్యాదు చేయటంతో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. మంత్రి కొండా సురేఖ సిఫార్సుతోనే ఆగస్టు 12న ఆమె అనుచరుడైన రాంబాబు అనే వ్యక్తికి ఆలయ అధికారులు 49 కోడెలను అందించినట్టు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంత్రిని మెప్పించడం కోసమే నిబంధనలకు విరుద్ధంగా కోడెలను అప్పగించారనే ప్రచారం నడుస్తోంది. కేవలం 2, 3 కోడెలను మాత్రమే రైతులకు అందించి మంత్రి చెప్పినందుకే రాంబాబు అనే వ్యక్తికి ఒకేసారి 49 కోడెలను ఇచ్చారని ఆరోపిస్తున్నారు. అయితే తాను మాత్రం కోడెలను టెండర్ ద్వారా పొందినట్లు రాంబాబు పోలీసులకు చెప్తున్నాడు. ఈ నేపథ్యంలో మంత్రి అనుచరుడు రాంబాబుపై వరంగల్ జిల్లా గీసుకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పశువుల వ్యాపారి అయిన మంత్రి అనుచరుడు రాంబాబుకు.. ఏకంగా 49 రాజన్న కోడెలు అప్పగించడంపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఒకే వ్యక్తికి 49 కోడెలను కేటాయించడంపై విచారణ జరిపించాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు వేములవాడ రాజన్న కోడెల తరలింపుపై ఆలయ ఈఓ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ధర్నా చేపట్టారు. ఈవోను వెంటనే సస్పెండ్ చేసి కోడెల వ్యవహారంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మంత్రి అనుచరులకు రాజన్న కోడెలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. మంత్రివర్గం నుంచి కొండా సురేఖను కూడా బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

### కొత్త కలర్ ఆప్షన్‌లో మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా..

## మోటరోలా ఎడ్జ్ 50 నియో..!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు కొత్త కలర్ ఆప్షన్ లో తీసుకొస్తున్నది. పాంటోన్ కలర్ మొచ్చా మౌజ్ రంగులో వచ్చే ఏడాది వస్తాయని తెలిపింది. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీ+ ఎల్టీపీఓ పోలెడ్ మెయిన్ డిస్ ప్లే, 4అంగుళాల కవర్ స్క్రీన్, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 6.4 అంగుళాల ఫ్లాట్ ఎల్టీపీఓ పోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటాయి.మొచ్చా మౌజ్ కలర్ ఆప్షన్ లో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో మాత్రమే లభిస్తాయి. భారత్ మార్కెట్లో లభిస్తుందా? లేదా? అన్న సంగతి వెల్లడి కాలేదు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లు, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ నాటికల్ బ్లూ, పయోంకియా, లాట్టే, గ్రిసైల్లె షేడ్స్ లో ఆవిష్కరించారు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.99,999లకు లభిస్తుంది. 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీ+ మెయిన్ స్క్రీన్, 4 అంగుళాల ఔటర్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ ఎస్వోసీ, 45 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 4000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. డ్యుయల్ 50మెగా పిక్సెల్ రేర్ కెమెరాలు, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి.

## మారుతి కార్ల ధరలు మరింత పైకి

### 4 శాతం వరకు పెంచబోతున్న సంస్థ

న్యూఢిల్లీ, డిసెంబర్ 6 : కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ.25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా.

### మహీంద్రా, ఎంజీ కూడా..

మహీంద్రా, ఎంజీ మోటర్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించాయి. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. రవాణ ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది.




## కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి





ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరులోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్‌లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రాలగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

## త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా..!

దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరుగబోతున్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.






## సానియా మీర్జా రెండో పెళ్లి?

భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా తెలియని వారంటూ లేరు. పాక్ క్రికెటర్ షోయబ్ మాలిక్‌ను లవ్ మ్యారేజ్ చేసుకొని విడిపోయిన విషయం తెలిసిందే. ఈ సెలబ్రిటీ కపుల్ తక్కువ టైమ్‌లోనే విడాకులు తీసుకున్నారు. అయితే ప్రస్తుతం సానియా మీర్జాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అది ఏంటో తెలుసా? షోయబ్ మాలిక్ సానియా మీర్జా కంటే ముందు అయేషా సిద్ధిఖీ అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. ఇక ఆ తర్వాత 2010లో సానియా మీర్జాతో పెళ్లి బంధంలో అడుగు పెట్టాడు. వీరు విడాకులు తీసుకున్న తర్వాత 2024, జనవరిలో పాక్ నటి సనా జావేద్‌ను మూడో పెళ్లి చేసుకున్నాడు. షోయబ్‌సనా పెళ్లి ఫొటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయ్యేదాకా సానియా నుంచి అతడు విడిపోయిన సంగతి తెలియలేదు. చివరికి ఈ విషయంలో సానియా తండ్రి క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు విడాకుల తర్వాత సానియా ఎవరిని పెళ్లి చేసుకోనుందనేది ఆసక్తికరంగా మారింది. సానియా పెళ్లికి సంబంధించి పలు పుకార్లు షికార్లు చేశాయి. గతంలో ఆమె పాకిస్థానీ సింగర్‌ను మ్యారేజ్ చేసుకున్నట్లు రూమర్స్ వినిపించాయి. ఇక ఆ మధ్య సానియా మీర్జా ప్రముఖ క్రికెటర్‌తో నిశ్చితార్థం చేసుకున్నట్లు కొన్ని చోట్ల రూమర్స్ వచ్చాయి. దానికి సంబంధించి ఓ ఫోటో కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆమె భారత క్రికెటర్ మహమ్మద్ షమీని పెళ్లి చేసుకోనుందని వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఫోటో ఫేక్ అని తేలింది. ఇక విడాకులు తీసుకున్నప్పటి నుంచి సానియా మీర్జా సింగిల్ గానే ఉంది. ఇక తాజాగా సానియా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఫోటో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ ఇంటర్నెట్‌లో వైరల్ అవుతుంది. 'కొత్త జీవితం ప్రారంభించాలి' అంటూ పెట్టిన పోస్ట్‌కు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఓ వ్యక్తి మాత్రం ముస్లిం వ్యక్తిని మాత్రం చేసుకోవద్దంటూ కామెంట్ చేశాడు. దీనికి సోషల్ మీడియాలో మద్దతు లభిస్తుం మరికొందరు మాత్రం ముస్లిం వ్యక్తినే చేసుకోవాలంటూ మెసేజ్ పెడుతున్నారు. ఇదిలా ఉండగా సానియా మీర్జా విడాకుల సమయంలో చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తున్నారు మరికొందరు. ఆ సమయంలో సానియా మీర్జా రెండోపెళ్లి చేసుకోవాలా.. ఒంటరిగా ఉండలేమా అంటూ చెప్పుకొచ్చింది. అయితే సానియా మీర్జా పెళ్లి చేసుకుంటుందా లేదా అనేది వ్యక్తిగత విషయం. పెళ్లి చేసుకుంటుదో.. లేదో వేచి చూడాలి మరి.







## ఆస్ట్రేలియాపై ఒత్తిడి పెంచలేకపోయారు..!

### భారత ఆటగాళ్లపై విరుచుకుపడ్డ మాజీ కెప్టెన్ గవాస్కర్






బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ ఓవల్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా పట్టు సాధించింది. రెండురోజు ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లను ధీటుగా ఎదుర్కొని.. ట్రావిస్ హెడ్ సెంచరీతో కదం తొక్కాడు. 141 బంతుల్లో 140 పరుగులు చేశాడు. ఇందులో 14 ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. ఈ ఆస్ట్రేలియా బ్యాటర్‌పై భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ ప్రశంసిస్తూ.. టీమిండియా ఆటగాళ్లపై విరుచుకుపడ్డారు. ఆస్ట్రేలియా బ్యాటర్లపై ఒత్తిడి పెంచడంలో భారత్ విఫలమైందన్నారు. భారత బౌలర్లు బౌన్సర్లు వేయలేకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ట్రావిస్ హెడ్ దూకుడుగా బ్యాటింగ్ చేస్తూ భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నించాడని చెప్పారు. భారత బౌలర్లు ఇదే విధంగా చేయడంలో విఫలమయ్యారన్నారు. హెడ్‌ను షార్ట్ బాల్‌తో పరీక్షించాల్సిందని.. కానీ, భారత్ అలా చేయలేకపోయిందన్నాడు. ప్రపంచకప్ ఫైనల్‌లో భారత బౌలర్లు హెడ్‌ను పరీక్షించలేకపోయారని.. అతన్ని బౌన్సర్లతో చాలా అరుదుగా ప్రయత్నించారన్నారు. ఓవల్ లాంటి పిచ్‌లపై బౌన్సర్లు వేసి ప్రయత్నించాల్సిందని.. బౌలర్లు అలా ప్రయత్నించలేదన్నారు. భారత్‌పై ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 337 పరుగులు చేసి 157 పరుగుల ఆధిక్యం సాధించింది. 140 పరుగులు చేసి ఆసిస్‌కు ఆధిక్యం అందించడంలో కీలకపాత్ర పోషించాడు. 82వ ఓవర్‌లో నాలుగో బంతికి సిరాజ్ అతన్ని బౌల్డ్ చేశాడు. అయితే, సిరాజ్ సహనం కోల్పోయి దూకుడుగా వ్యవహరించాడు. సిరాజ్ వైఖరిని గవాస్కర్ తప్పుపట్టాడు. ట్రావిస్ హెడ్ అవుట్ అయ్యాక సిరాజ్ సెల్యూట్ చేసి సెంచరీ చేసినందుకు గౌరవించి ఉంటే.. గ్రౌండ్‌లో అభిమానుల మధ్య హీరోగా ఎదిగి ఉండేవాడని.. కానీ, దానికి విరుద్ధంగా చేశాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. సెంచరీ కొట్టిన లోకల్ హీరోపై అలా చేయడం సరికాదన్నారు.




## అన్మోల్ సంచలనం

### గువాహటి మాస్టర్స్ టోర్నీ

గువాహటి: గువాహటి మాస్టర్స్ సూపర్-100 బ్యాడ్మింటన్ టెర్నీలో భారత యువ షట్లర్ అన్మోల్ ఖర్బ్ సంచలనం సృష్టించింది. టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ లలిన్రాత్ చైవాన్‌కు దిమ్మతిరిగే షాక్ ఇస్తూ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో అన్మోల్ 21-13, 22-24, 22-20తో లలిన్రాత్(థాయ్‌లాండ్)పై విజయం సాధించింది. మరో పోరులో మాన్సిసింగ్ 20-22, 18-21తో యటవీన్ కాటెక్లెంగ్ (థాయ్‌లాండ్) చేతిలో ఓటమిపాలైంది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో మూడో సీడ్ సతీశ్‌కుమార్ 21-19, 21-13తో సరన్ జంప్రి(థాయ్‌లాండ్)పై గెలిచి సెమీస్‌లోకి వెళ్లాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఐదోసీడ్ ధ్రువ్ కపిల-తనీషా క్యాస్ట్రో 21-16, 21-14తో సాత్విక్‌రెడ్డి-వైష్ణవి జోడీపై గెలిచింది. మహిళల డబుల్స్‌లో టాప్‌సీడ్ జోడీ అశ్విని పొనప్ప, తనీశ 21-18, 21-13తో ఐదోసీడ్ హువాంగ్ కెజిన్, టాంగ్ రుయిజిపై గెలిచి సెమీస్‌లోకి ప్రవేశించారు.

### గంటకు 181.6 కిలోమీటర్ల వేగంతో సిరాజ్ బౌలింగ్ వేశాడా..?

## వరల్డ్ రికార్డ్ సృష్టించాడా?



భారత్ -ఆస్ట్రేలియా మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్ అడిలైడ్ ఓవల్ వేదికగా జరుగుతున్నది. ఈ మ్యాచ్ మహ్మద్ సిరాజ్ 2.90 ఎకానమీ రేట్‌తో బౌలింగ్ ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక వీడియో బాగా వైరల్ అవుతోంది. 181.6 కిలోమీటర్ల వేగంతో బంతిని విసిరినట్లుగా చూపుతున్న వీడియో వైరల్ అవుతున్నది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 25వ ఓవర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఓవర్‌లోని నాల్గవ బంతిని మహ్మద్ సిరాజ్ బౌల్ చేశాడు. స్క్రీన్‌పై బ్రాడ్‌కాస్టర్ బంతి వేగాన్ని 181.6 కిమీ వేగంతో వేసినట్లుగా చూపించగా.. అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భారత బౌలర్ సరికొత్త రికార్డు నెలకొల్పాడని అభిమానులు భావించారు. అయితే, ఇందులో ఎలాంటి వాస్తవం లేదని.. పొరపాటున స్క్రీన్‌పై బౌలింగ్ స్పీడ్ కనిపించింది. అత్యంత వేగంగా బంతిని విసిరిన ప్రపంచ రికార్డు పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ పేరిట ఉన్నది. 2003 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌పై 161.3 కిలోమీటర్ల వేగంతో అక్తర్ బంతిని విసిరాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో సిరాజ్ వేసిన బంతి స్పీడ్ ఇంతకంటే చాలా ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో సిరాజ్.. షోయబ్ అక్తర్ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడని భావించారు. బ్రాడ్‌కాస్టర్ పొరపాటు వల్ల డిస్‌ప్లే అయ్యింది. ఇక ఇదిలా ఉండగా.. ఓ ఓవర్‌లో మార్నస్ లాబుషాగ్నే బ్యాటింగ్ చేస్తుండగా.. మహ్మద్ సిరాజ్ బౌలింగ్ వేశాడు. సిరాజ్ తన ఓవర్ చివరి బంతిని వేయడానికి సిద్ధమయ్యాడు. రన్ అప్ తీసుకోగా.. ఆ సమయంలో బ్యాటర్ లాబుస్చాగ్నే.. సైట్ స్క్రీన్ ముందు నుంచి ఓ వ్యక్తి వెళ్తుడడంతో ఏకాగ్రత కోల్పోయాడు. ఆ తర్వాత లబుషాగ్నే వెనక్కి తగ్గడంతో సిరాజ్ ఆగ్రహానికి గురయ్యాడు. కోపంతో అతని వైపు బంతిని విసురుతూ విరుచుకుపడ్డాడు. ప్రస్తుతం ఈ వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.




# బాక్సాఫీస్‌పై పుష్పరాజ్ విధ్వంసం..

## రెండు రోజుల్లో రూ.449 కోట్లు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పుష్ప ది రూల్' (Pushpa 2 The Rule) బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ సినిమా డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ టాక్‌తో కలెక్షన్ల వర్షం కురిపిస్తుంది. ఈ సందర్భంగా రెండో రోజు కలెక్షన్స్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చింది చిత్రబృందం. 'పుష్ప ది రూల్'(Pushpa 2 Collections) ప్రపంచవ్యాప్తంగా మొదటిరోజు రూ.294 కోట్ల వసూళ్లు రాబట్టిందని మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. రెండో రోజు ఏకంగా రూ.155 కోట్ల వసూళ్లను సాధించింది. దీంతో రెండు రోజుల్లో రూ.449 కోట్ల కలెక్షన్స్ సాధించింది ఈ చిత్రం. ఇక ఈ కలెక్షన్స్‌లో ఇండియా వైడ్ రూ.250 కోట్లు రాగా.. అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారానే రూ. 180 కోట్లకు పైగా వసూలు చేసిందని సమాచారం. మరోవైపు ఈ ఏడాదిలో మొదటిరోజు బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ ఇచ్చిన చిత్రంగా పుష్ప 2 రికార్డ్ క్రియేట్ చేసింది. అంతకుముందు ఈ రికార్డు ఎన్టీఆర్ నటించిన దేవరతో (రూ.172 కోట్లు) పాటు.. ప్రభాస్ కల్కి (రూ.192 కోట్లు) చిత్రాలపై ఉంది. ఓవరాల్‌గా ఇండియాలో ఫస్ట్ డే కలెక్షన్స్ సాధించిన చిత్రాలలో పుష్ప 2 మొదటి స్థానంలో ఉండగా.. రాజమౌళి ఆర్ఆర్ఆర్ (రూ. 223 కోట్లు) రెండో స్థానంలో.. ప్రభాస్ బాహుబలి 2 (రూ. 214 కోట్లు), కల్కి (రూ.192 కోట్లు), సలార్ (రూ.178 కోట్లు) వరుసగా మూడు నాలుగు, ఐదు స్థానాల్లో ఉండగా.. ఎన్టీఆర్ దేవర (రూ.172 కోట్లు) ఆరో ప్లేస్‌లో ఉంది. ఇంకా ఇవే కాకుండా.. కేజీఎఫ్ (రూ.162 కోట్లు), లియో (రూ.140 కోట్లు) షారుఖ్ జవాన్, యానిమల్ తదితర చిత్రాలు ఉన్నాయి.




# ఒక రోజు.. ప్రేమకథ

దక్షిణాదిలో తిరుగులేని గుర్తింపును సంపాదించుకున్న అగ్ర కథానాయిక సాయిపల్లవి ఇప్పుడు బాలీవుడ్‌పై దృష్టి పెడుతున్నది. 'రామాయణ' చిత్రం ద్వారా ఆమె హిందీ చిత్రసీమలోకి అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో పాటు అమీర్‌ఖాన్ తనయుడు జునైద్‌ఖాన్‌తో కలిసి ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నది. అమీర్‌ఖాన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు సునీల్‌పాండే దర్శకుడు. ఈ చిత్రానికి 'ఏక్ దిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ విషయాన్ని అమీర్‌ఖాన్ స్వయంగా వెల్లడించారు. హృద్యమైన ప్రేమకథాంశమిదని, ఈ సినిమాతో సాయిపల్లవి ఉత్తరాది యువతకు చేరువవుతుందని చిత్రబృందం పేర్కొంది. ఇదిలావుండగా ఇటీవల విడుదలైన 'అమరన్' చిత్రంలో సాయిపల్లవి అద్భుతాభినయానికి సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ సినిమా బాలీవుడ్‌లో కూడా హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి హిందీ సినిమాల తాలూకు అప్‌డేట్స్‌పై అక్కడి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# శత్రువులను భయపెట్టే విధ్వంసం



సన్నీడియోల్ కథానాయకుడిగా టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ బాలీవుడ్ యాక్షన్ చిత్రం 'జాట్'. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమా టీజర్‌ని శుక్రవారం విడుదల చేశారు. హీరో, పోలీస్ ఆఫీసర్ పాత్రల మధ్య సాగే డైలాగులతో టీజర్ మొదలైంది. హీరో డైలాగ్.. అతని నటోరియస్ నేచర్, శత్రువులను భయపెట్టే విధ్వంస మార్గాన్ని సూచిస్తున్నది.విలన్ల కాళ్లూ, చేతులు గొలుసులతో కట్టేసి, వేళ్లాడదీసి, వారిమధ్య నుంచి ఉద్వేగంగా, ఉద్రేకంగా వస్తున్న హీరో ఇంట్రడక్షన్ టీజర్‌లో హైలైట్. భారీ ఫ్యాన్‌ని చేతబూని హీరో చేస్తున్న ఫైట్ సీక్వెన్స్ మాస్ మెచ్చేలా ఉంది. మెయిన్ విలన్‌గా రణదీప్ హుడాను పరిచయం చేయడంతో ఈ టీజర్ ముగిసింది. వినీత్‌కుమార్‌సింగ్, సయామి ఖేర్, రెజీనా కసాండ్రా ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రిషి పంజాబి, సంగీతం: ఎస్. థమన్.



# ఇంకెప్పుడూ నటించొద్దన్నారు

'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో అభినందనలు అందుకుంటున్న అందాల రష్మిక.. తన తాజా ఇంటర్వ్యూ ద్వారా ఆనందాన్ని వ్యక్తంచేస్తూ.. పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. "'శ్రీవల్లి' లాంటి పాత్ర చేసినందుకు నన్నందరూ మంచి నటి అని మెచ్చుకుంటున్నారు. కానీ నా స్కూల్ టైమ్‌లో ఓసారి స్టేజ్ షో చేశా. అది ఎవరికీ నచ్చలేదు. కొందరైతే.. 'ఇంకెప్పుడూ నటించకు' అని ఉచిత సలహా కూడా పారేశారు' అంటూ అందంగా నవ్వేసింది రష్మిక. ఇంకా చెబుతూ 'పదిమందిలో ఉన్నప్పుడు అక్కడ నన్నెవరూ నవ్వుతూ పలకరించకపోతే.. ఆ ప్రదేశంలో నేనుండలేను. అది నా బలహీనత. అంతేకాదు, కొన్ని రూమర్ల వల్ల కూడా కన్నీరు పెట్టుకున్న సందర్భాలున్నాయి. నా రెమ్యునరేషన్ గురించి ఏవేవో రాశారు. నిజానికి డబ్బు గురించి అస్సలు పట్టించుకోను. తొలి సినిమాకు తీసుకున్న పారితోషికం కేవలం రెండున్నర లక్షలు. నాకు క్యారెక్టర్ ముఖ్యం. అయితే.. డబ్బు తక్కువ ఇచ్చినా పర్లేదు కానీ.. ఫ్రీగా మాత్రం చేయకూడదనేది నా పాలసీ' అని చెప్పారు 'ఓ మంచి బయోపిక్‌లో నటించాలి. అలాగే.. 'బాహుబలి'లో దేవసేన లాంటి పాత్ర చేయాలి. ఈ రెండు కోరికలు ఎప్పుడు తీరతాయా అని ఎదురు చూస్తున్నా' అని తెలిపారు రష్మిక. ప్రస్తుతం రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్, కుబేర, సికిందర్, ఛావా, థామ చిత్రాల్లో నటిస్తూ ఆమె బిజీబిజీగా ఉన్నది.




# హీరోయిన్‌ను పెళ్లి చేసుకున్న కలర్ ఫొటో దర్శకుడు

కలర్ ఫొటో సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సందీప్ రాజ్, నటి చాందినీ రావు మూడు ముళ్ల బంధంలోకి అడుగుపెట్టారు. తిరుమలలో వీరిద్దరి పెళ్లి ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హీరో సుహాస్ దంపతులతో పాటు నటుడు వైవా హర్ష తదితరులు హాజరై సందడి చేశారు. సందీప్ పెళ్లికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కలర్‌ఫొటో సినిమాతో డైరెక్టర్‌గా మంచి ఫేం సంపాదించాడు సందీప్ రాజ్. ప్రముఖ యూట్యూబ్ ఛానల్ ఛాయి బిస్కెట్‌లో షార్ట్ ఫిలిమ్స్‌తో కెరీర్ మొదలుపెట్టిన ఈ యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ డెబ్యూ సినిమాగా కలర్ ఫొటో ఓటీటీలో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. నటి చాందీని రావు విషయానికి వస్తే.. కలర్‌ఫొటో, రణస్థలి, హెడ్ అండ్ టేల్స్‌తోపాటు పలు వెబ్ సిరీస్‌లలో నటించించింది. చాందిని రావు ప్రొడక్షన్ హౌస్‌ను కూడా మెయింటైన్ చేస్తుంది. సందీప్ రాజ్ ప్రస్తుతం రోషన్ కనకాలతో Mougli సినిమా ప్రకటించాడని తెలిసిందే. ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ షురూ కానున్న ఈ చిత్రం 2025లో విడుదల కానుంది.

# ఆర్కాడీ ప్రపంచంలో..

సాయిదుర్గతేజ్ ప్రస్తుతం పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్న విషయం తెలిసిందే. రోహిత్ కేపీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ వెలువడింది. ఈ నెల 12న టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు గ్లింప్స్‌ను రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఆర్కాడీ అనే ఊహాత్మక ప్రపంచం నేపథ్యంలో సాగే ఈ పీరియాడిక్ డ్రామాలో సాయిదుర్గతేజ్ పాత్ర అత్యంత శక్తివంతంగా ఉంటుందని, పీడితులను రక్షించే ధీరోదాత్తుడిగా కనిపిస్తాడని చెబుతున్నారు. ఐశ్వర్యలక్ష్మీ, జగపతిబాబు, శ్రీకాంత్, సాయికుమార్, అనన్య నాగళ్ల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, రచనదర్శకత్వం: రోహిత్ కేపీ.





## వార్ 2లో హృతిక్, ఎన్టీఆర్ మధ్య

# క్రేజీ డ్యాన్స్

దేవరతో సాలిడ్ హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వార్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో హృతికి రోషన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ కీలక పాత్రలో మెరుస్తున్నాడు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా కోసం ఎన్టీఆర్.. చొక్కా లేని సన్నివేశాల్లో నటించబోతున్నట్లు తెలుస్తుంది. గతంలో టెంపర్ సినిమాలో ఓ పాటలో.. అలాగే అరవింద సమేత సినిమాలో ఫైట్ సీక్వెన్స్ లో షర్ట్ లేకుండా కనిపించాడు తారక్. తాజాగా వార్ 2 లోనూ అదే చేస్తున్నట్లు తెలుస్తుంది. వార్ 2 లో హృతిక్ ఎన్టీఆర్ మధ్య ఫైట్ ఉంటుందని తెలుస్తోంది. అంతేగాకుండా నాటు నాటు తరహాలో ఇద్దరు కలిసి డాన్స్ కూడా చేయబోతున్నట్లు దర్శకుడు అయన్ ముఖర్జీ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. దీనికోసం తారక్ డాన్స్ కూడా ప్రాక్టీస్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే తారక్ ఫ్యాన్స్‌తో పాటు హృతిక్ ఫ్యాన్స్‌కు పండగనే చెప్పాలి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com